# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 363, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 17 - మార్చి - 2025




మిగతా 2లో

### భూమ్మీదకు సునీతా విలియమ్స్.. ఆమె జీతం ఎంతో తెలుసా ?

ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు వాళ్లిద్దరు మార్చి 19 (బుధవారం) భూమ్మీదకు రానున్నారు.

ఎనిమిది రోజుల పాటు ఐఎస్ఎస్‌కు వెళ్లిన వ్యోమగాములు నెలల తరబడి అక్కడే ఉండాల్సి వచ్చింది

## శాంతి కోసం యత్నిస్తే.. శత్రుత్వం, ద్రోహమే ఎదురైంది



- వారి(పాకిస్తాన్)తో ఎప్పుడూ శాంతి చర్చలకోసం ప్రయత్నించినా అది విఫలయత్నంగానే మిగిలిపోయింది
- వారికి ఎప్పటికైనా జ్ఞానం కలిగి తమతో శాంతి మార్గాన్ని ఎంచుకుంటారనే ఆశిస్తున్నా

న్యూఢిల్లీ: ఆసియా దేశాల్లో భాగమైన పాకిస్తాన్ ఎప్పుడూ తమతో శత్రుత్వాన్ని మాత్రమే కోరుకుంటోందని భారత ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. వారి(పాకిస్తాన్)తో ఎప్పుడూ శాంతి చర్చలకోసం ప్రయత్నించినా అది విఫలయత్నంగానే మిగిలిపోయిందన్నారు. వారితో శాంతి చర్చలు చేసిన ప్రతీసారి ద్రోహం?, శత్రుత్వం మాత్రమే ఎదురైంది. వారికి ఎప్పటికైనా జ్ఞానం కలిగి తమతో శాంతి మార్గాన్ని ఎంచుకుంటారనే ఆశిస్తున్నామన్నారు ప్రధాని మోదీ., లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ తో మిగతా..2లో



మిగతా 2లో

## అన్నిరంగాల్లో అభివృద్దే ధ్యేయం

- ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో త్వరలో చట్టం తేనుంది
- 2026 జనాభా లెక్క ల ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నాం

## మే నెలలో తల్లుల ఖాతాల్లో
# నిధులు జమ చేస్తాం

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమ లు చేస్తామని స్పష్టం
- గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసింది
- ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది






అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమ లు చేస్తామని స్పష్టం చేసారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసిందని విమర్శించారు. బడ్జెట్ లో ఇప్పటికే పథకాలు నిధులు చేసిన ఏపీ ప్రభుత్వం వచ్చే ఆర్దిక సంవత్సరంలో అమలు దిశగా కార్యాచరణ సిద్దం చేస్తోంది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పైన గతంలో ఏ హామీ ఇచ్చామో.. అదే విధంగా అమలు చేస్తామని.. మే నెలలో తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

తల్లికి వందనం అమలు

ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పథకం అమలు పైన స్పష్టత ఇచ్చారు. తణుకు పర్యటనలో భాగంగా చంద్రబాబు స్థానికులతో ముఖా ముఖి నిర్వహించారు. ఆ సమయంలో తల్లికి వందనం అమలు పైన ప్రకటన చేసారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందే మే నెలలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. ఈ మేరకు బడ్జెట్ లో తల్లికి వందనం పథకం మిగతా..2లో




హైదరాబాద్/అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. నేడు కూడా అదే పరిస్థితి ఉండనుంది. వీకెండ్ టూర్లు, ప్రయాణం చేసేవారికి నేడు ఎండతో ఎంతో ఇబ్బంది ఉండనుంది. కొంత గాలులు వీస్తుంటాయి. కర్నాటక, తెలంగాణ, రాయలసీమలో శనివారం అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. శాటిలైట్ అంచనాల ప్రకారం..భూమధ్య రేఖా ప్రాంతంలో దట్టంగా మేఘాలు ఉన్నాయి. భారతదేశ దక్షిణ ప్రాంతాల్లో మేఘాలు అంతగా లేవు. అందుకే నేడు ఏపీ,తెలంగాణ ప్రాంతాల్లో పొడి వాతావరణమే ఉంటుంది. అయితే మేఘాలు వచ్చే అవకాశం ఉంది. ఇక పలు చోట్లు మిగతా 2లో

## ఆరేండ్లయినా భర్తీ లేదు..

లడఖ్లో ఖాళీగా 1,275 గెజిటెడ్ పోస్టులులడఖ్

కేంద్ర ప్రభుత్వ శాఖల్లోనూ..కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ ఉద్యోగాలు భర్తీకి నోచుకోవటంలేదు



2లో

## ఐదు రోజుల పర్యటన కోసం భారత్కు న్యూజిలాండ్ ప్రధాని

2023 నవంబర్లో న్యూజిలాండ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత క్రిస్టోఫర్ భారత్లో పర్యటించడం ఇదే మొదటిసారి

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా క్రిస్టోఫర్ పర్యటన





2లో

## అమెరికాలో తుపాను బీభత్సం.. 17 మంది దుర్మరణం

కొన్ని రాష్ట్రాలు పెను తుపాను బారినపడితే మరికొన్ని చోట్ల టోర్నడోలు విజృంభించాయి

# మూడేళ్లలో కొత్త రికార్డు!



- తొలిసారి ఢిల్లీలో గాలి నాణ్యత గణనీయంగా మెరుగుపడింది
- (మార్చి 15న) నమోదైన గాలి నాణ్యత సూచీ 85గా నమోదు
- జనవరి 1 నుంచి మార్చి 15 మధ్య కాలంలో గత మూడేళ్లలో నమోదైన అత్యల్ప స్థాయి కావడం విశేషం

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ ప్రజలకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ఎందుకంటే గత మూడేళ్లలో తొలిసారి ఢిల్లీలో గాలి నాణ్యత గణనీయంగా మెరుగుపడింది. శనివారం (మార్చి 15న) నమోదైన గాలి నాణ్యత సూచీ 85గా నమోదైంది. ఇది జనవరి 1 నుంచి మార్చి 15 మధ్య కాలంలో గత మూడేళ్లలో నమోదైన అత్యల్ప స్థాయి కావడం విశేషం. దీంతో కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ 2025లో తొలిసారిగా ఢిల్లీ గాలి నాణ్యత 'సంతృప్తికరమైన' విభాగంలోకి చేరుకుందని ప్రకటించింది.

దీనికి ముందు మిగతా..2లో




మిగతా 2లో

### ధనిక రాష్ట్రమైన తెలంగాణను
## కేసీఆర్ దివాలా తీయించారు

రూ.200 కోట్లతో జాఫర్‌గఢ్ మండలంలోని కోనాయాచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీ

రూ.45. 5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి

## సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా
# వంద శాతం చెల్లిస్తాం

### ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలపై సీఎం కీలక ప్రకటన

- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తాం
- ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలను ఎగ్గొట్టేందుకు రిటైర్మెంట్ వయసును గత ప్రభుత్వం 58 నుంచి 61కి పెంచింది
- వారంతా ఇప్పుడు రిటైర్ అవుతున్నారని, వారి బకాయిలను 2025 - 26 ఫైనాన్షియల్ ఇయర్ ముగిసేలోగా చెల్లిస్తాం



హైదరాబాద్: ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలను వారి సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా వంద శాతం చెల్లిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలను ఎగ్గొట్టేందుకు రిటైర్మెంట్ వయసును గత ప్రభుత్వం 58 నుంచి 61కి పెంచిందని సీఎం రేవంత్ ఆరోపించారు. వారంతా ఇప్పుడు రిటైర్ అవుతున్నారని, వారి బకాయిలను 2025 - 26 ఫైనాన్షియల్ ఇయర్ ముగిసేలోగా చెల్లిస్తామని శాసనమండలిలో స్పష్టం చేశారు. ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇచ్చేందుకే తల ప్రాణం తోకకు వస్తోందని, అదనంగా ఏ కోరికలు కొరవద్దని విజ్ఞప్తి చేశారు. సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన అంశాల ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని, అందుకు ప్రజా ప్రతినిధులతో పాటు ఉద్యోగులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగంపై రెండు రోజులుగా సాగిన చర్చకు శాసనమండలి, శాసనసభల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి వచ్చే సహేతుకమైన సలహాలను తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. వాస్తవాలను వివరిస్తూ పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. 'గడిచిన 15 నెలలుగా ప్రభుత్వం అమలు మిగతా..2లో



2

### జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు: పవన్ కల్యాణ్ పై షర్మిల విమర్శలు

- ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీర్ణించుకున్నట్టుందని విమర్శలు

## ఇది జగన్మాత ఆదేశం

### అది కైలాసం..ఇది మురుగన్ నివాసం.!!

- ఉత్తరాన పరమశివుని కైలాసం ఉందన్న పవన్ కళ్యాణ్
- కైలాసం, మురుగన్ వెలిసిన ప్రదేశమే భారతదేశమన్న జనసేనాని
- సోషల్ మీడియాలో ఆసక్తికర స్పందన

మిగతా 2లో




అమరావతి: జయకేతనం పేరుతో కాకినాడ జిల్లా పిఠాపురంలో జనసేన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభ.. సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహా ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఇచ్చిన ప్రసంగాల దుమారం తగ్గట్లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ మిగతా..2లో

# శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు మంత్రికి ఆహ్వానం-గోడ పత్రిక ఆవిష్కరణ



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు బనగానపల్లె పట్టణ మంత్రివర్యులు శ్రీ బి.సి. జనార్దన్ రెడ్డి దంపతులకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, మాజీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి మరియు ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ ఆహ్వానించారు. బనగానపల్లె మండలం నందవరం లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు ఉగాది పండుగ పురస్కరించుకొని మార్చి 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ వరకు అమ్మవారి రాయబారది, జ్యోతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ ఆదివారం బిసి జనార్ధన్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఉగాది ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అమ్మవారి జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉగాది ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆలయంలో చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం భాగంలో మంత్రివర్యులు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉగాది బ్రహ్మోత్సవాలలో అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీర్వచనాలు పొందగలరని కోరారు.

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం : మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నంద్యాల పట్టణంలో సంజీవనగర్ గేట్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 మద్రాసులో జన్మించారని ఈయన విద్యాభ్యాసం అంతా మద్రాసులోనే జరిగిందని. పొట్టి శ్రీరాములు గారు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడుని తర్వాత మళ్ళీ 1941–42 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు ,క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి యైన మహాపురుషుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆంధ్రులకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు. ఈయన 1952 డిసెంబర్ 15 న స్వర్గస్తులైనారన్నారు . ఈయన ఉద్యమ ఫలితంగా 1953 నవంబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందని. ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు ఎల్లవేళల స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఫరూక్ కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మున్సిపల్ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరజీవి ఆత్మత్యాగం అజరామరం



రెంటచింతల, మండల రిపోర్టర్–శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : తెలుగు రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మత్యాగం అజరామరం అని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక రామాలయం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఏచూరి వెంకట సైదయ్య ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అమరజీవి ప్రాణత్యాగాన్ని స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోర్ధనణకు జీవితాంతం కృషి చేసిన శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ ఎవరైతే మన కోసం త్యాగాలు చేశారో వారిని స్మరిస్తూ కోవడం కోసం ఆ మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలకు వారి సేవలను తెలియపరుస్తున్నామన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం, ఉనికి కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం చిరస్మరణీయమన్నారు.పొట్టి శ్రీరాములు బలిదానంతో ఏర్పడ్డ ఆంధ్ర రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అందరం కృషిచేసినప్పుడే శ్రీరాములు ఆత్మార్పణకు విలువ చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా 30 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని నిర్వాహకులు వితరణ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు మూలి రాజారెడ్డి,గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, నాళం బాబు, చినబాబు తదితర ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేసిన జనసైనికులుకు ధన్యవాదాలు తెలిపిన అంగులూరి నరసింహారావు



లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్ ): పవన్ కల్యాణ్ గారి ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొనసాగేలా నెల్లూరు జనసేన పార్లమెంటు సమన్వయ కర్త శ్రీ వేములపాటి అజయ్ కుమార్ గారి సూచనలు మేరకు మా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు గారి ఆధ్వర్యంలో చలో పిఠాపురం కార్యక్రమానికి తరలివచ్చిన జనసైనికులకు లింగ సముద్రం మండల జనసేన అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు గారు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా నరసింహారావు గారు మాట్లాడుతూ దేవళ్ళ భాస్కర్ రావు గారి సొంత నిధులతో రెండు బస్సులు ఏర్పాటు చేసుకుని జనసేన 12 వ ఆవిర్భావ సభకు మేమంతా వందలాదిమంది వెళ్ళాం అన్నారు. సభకు జయకేతనం నామకరణం చేసిన విధంగానే లక్షలాది మంది జనసేన నాయకులు జనసైనికులు తరలి వచ్చి సభను విజయవంతం చేశారు. సభా స్ఫూర్తి తో పవన్ కల్యాణ్ గారి లక్ష్యాలు సాధించే దిశగా కందుకూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా మా వంతు కృషి బలంగా చేస్తామని తెలిపారు. అలాగే పవన్ కల్యాణ్ గారి ప్రసంగం కేవలం జనసేన శ్రేణుల్లో నే కాకుండా ఆయన చూపిన జాతీయ భావాలు సనాతన ధర్మం గురించి చేసిన యావత్ భారత జాతిని ఆకట్టుకుంది అనడం లో అతిశయోక్తి లేదు. కందుకూరు నియోజకవర్గ జనసేన శ్రేణుల్లో ఉత్సాహం రేకెత్తాలా పలు కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చేపడతామని నరసింహారావు హామీ ఇచ్చారు.

# విఆర్ఓ ల రేషనలైజ్ క్లస్టర్ ప్రక్రియను స్వాగతిస్తున్నాము... వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సి నాగేంద్ర...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): ప్రభుత్వం అమలు చేయబోతున్న విఆర్ఓ ల రేషనలైజ్ క్లస్టర్ ప్రక్రియ ను స్వాగతిస్తున్నామని వి ఆర్ ఓ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. నాగేంద్ర తెలిపారు. ఆదివారము ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ ఖాళీలను గ్రేడ్ 1 వీఆర్వో ల తో భర్తీ చేయాలని అన్నారు. సి సి ఎల్ ఎ ఇచ్చిన నివేదికను అమలు చేయాలని ఉన్నారు. గ్రేడ్ 2 వీఆర్వోలకు డి డి ఓ గా తహసిల్దార్ ఉండాలన్నారు. రెవెన్యూ అధ్యక్షులు బొప్పరాజు నాయకత్వాన్ని మద్దతు తెలుపుతూ వారి ద్వారా వీఆర్వో ల డిమాండ్ ల ను సాధించాలని ఉన్నారు. విఆర్ఓ అందరు ఐక్యత తో ఉంటు మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెలపాలని అన్నారు.

# 18న పగిడి రాయిలో ఉచిత కంటి వైద్య శిబిరం....

తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని పగిడిరాయి గ్రామంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 18వ తేదీన జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలిక్ అసిస్టెంట్ హనుమంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు, కంటిలో అద్దము అమర్చు ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. కంటి ఆపరేషన్లకు అర్హులైన వారికి ఆ రోజే బస్సు సౌకర్యం కల్పించి కర్నూల్ కంటి ప్రాంతీయ వైద్యశాలకు తీసుకువెళ్లి, అక్కడ ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల అలాంటి వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని క్యాంపుకు హాజరై ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# కోర్టు భవనాలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ కె. మన్మధరావు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాలను గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ కె. మన్మధరావు నిన్న ఆదివారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు జూనియర్ సివిల్ జడ్జి ఎన్. నిఖిల్ రెడ్డి, న్యాయవాదులు సన్నిబోయిన శ్రీనివాసులు, బక్కమంతల వెంకటేశ్వర్లు, దేగా సురేష్, రాయి రమేష్, పఠాన్ రియాజ్, కృష్ణకాంత్, గోనుగుంట శ్రీనివాస్, కందుకూరు ఆర్బి డిఇ మరియు జె ఈ, స్థానిక తహసీల్దార్, సింగరాయకొండ ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి 124వ జయంతి సందర్భంగా పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సింగరాయకొండ న్యూ కార్యదర్శి జమిలి శివ సుబ్రమణ్యం, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కొత్తమాసు ఉదయలక్ష్మి, కోశాధికారి ఇమ్మడి సురేఖ, వి స్ కేపీ జిల్లా ఇంచార్జ్ పబ్బిశెట్టి శ్రీనివాసరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అచ్యుత చెంచు సుబ్బారావు, కొలపర్తి సుబ్బారావు, గోనుగుంట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచి చిత్తూరి హారిక దూదేకుల దర్గయ్య



దోర్నాల మండల రిపోర్టర్– ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం టిడిపిలో చేరిన దోర్నాల మేజర్ పంచాయితీ సర్పంచి చిత్తూరి హారిక వార్డ్ మెంబర్ తాతిరెడ్డి సుబ్బారెడ్డి నూరు బాషా సంఘం( దూదేకుల). జిల్లా అధ్యక్షుడు దూదేకుల దర్గయ్య అనుచరులతో కలిసి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు కపి సాధారముగా ఆహ్వానించారు. వైసిపి హయాంలో ప్రజలకు న్యాయం జరగలేదని. తెలుగుదేశం పార్టీ సంక్షేమ కార్యక్రమాలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చేసే అభివృద్ధి కార్యక్రమాలను చూసి తాము టిడిపిలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున్ రెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగు ఉపాధ్యక్షుడు షేక్ మాబు లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని కాశయ్య ( లాయర్) దోర్నాల మండలం . జనసేన పార్టీ అధ్యక్షుడు కేతి మురళి కడిమెట్ల శ్రీనివాస యాదవ్ గుర్రాల ప్రసాద్ గాలి తాతిరెడ్డి మౌలాలి సింగభూషి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి.



దోర్నాల మండలా రిపోర్టర్– ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల్లో నటరాజ్ సెంటర్ డివైడర్ పై వెలసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మొగిలి గుప్తా మాజీ ఎంపీటీసీ మొగిలి మహాలక్ష్మమ్మ మొగిలి సాయి శేఖర్ తంగిరాల రామిరెడ్డి ( సాయిరాం ) బొగ్గరపు రమేష్ లు పూలమాలేసి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల రామిరెడ్డి మాట్లాడుతూ సంకల్పమే జీవముగా దేశభక్తి ప్రాణంగా పుట్టాడు భరతమాత ముద్దుబిడ్డ అన్నారు. ఉప్పు సత్యాగ్రహ%శీ% క్విట్ ఇండియా ఉద్యమాలతో జైలు జీవితము అనుభవించారు అన్నారు. తెలుగు వారందరూ నిత్య%శీ% స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మ త్యాగం తెలుగువారి దృఢ సంకల్పానికి నిదర్శనం అన్నారు. అనంతరము గర్భిణీ స్త్రీలకు దోమతెరల కిట్టు చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైశాలలో రోగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొగిలి సాయి మొగిలి లక్ష్మీనారాయణ మాజీ ఎంపీటీసీ మొగిలి మహాలక్ష్మి మొగిలి సాయి శేఖర్ రమణారెడ్డి ఆర్యవైశ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు.



దోర్నాల మండల రిపోర్టర్– ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం అసనాబాద్ గ్రామంబస్ స్టేజి బయో డీజిల్ పెట్రోల్ పంపు వద్ద రోడ్డు ప్రమాదం ఆదివారం ఉదయం జరిగింది.



క్షతగాత్రుల కథనం ప్రకారం పెద్దారవీడు మండలం చాట్ల మడ గ్రామానికి చెందిన జడ్డ మార్కు తన తమ్ముడి పిల్లలతో కలిసి బైకు పై దోర్నాల్లోని చర్చికి బయలుదేరారు ఇదే సమయములో దోర్నాల నుండి మార్కాపురం వైపు వెళుతున్న కారు బైక్ ఢీకొన్నాయి. బైక్ పై ఉన్నవాళ్లు జెడ్డా మార్కుకు కాలు విరిగింది. ఇద్దరు చిన్న పిల్లలకు గాయాలు అయ్యాయి ఒకరు తీవ్రం గా గాయ పడ్డారు. క్షతగాత్రులను దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి. ప్రథమ చికిత్స అనంతరము నలుగురు క్షతగాత్రులను నరసరావుపేట ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. దోర్నాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎర్రగొండపాలెంలో నిదానంపాటి అమ్మవారి తిరుణాల



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం పట్టణములోని సాంబయ్య చెరువులో వెలసిన శ్రీ



నిదానంపాటి అమ్మవారు తిరుణాల ఆదివారం జరపటం జరిగినది ఈ తిరుణాలకమిటీ ఆధ్వర్యంలో బలిజేపల్ రాములు పూజారి కొన్ని సంవత్సరాల నుండి తిరుణాల జరుపుతున్నారు ఈ తిరుణాలకు అన్నదానము భజనలు కోలాటం పూజలు జరపటం ఆనవాయితీగా వచ్చుచున్నది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎరిక్షన్ బాబు.



దోర్నాల మండల రిపోర్టర్– ఆవులయ్య ( శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం పెద్దమంతనాల గిరిజన గ్రామంలో భూమిని మంతన్న కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంతనాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూమిని మంతన్న సతీమణి దోర్నాల మండలం టిడిపి అధ్యక్షులు ఏరువ మల్లికార్జున్రెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగు ఉపాధ్యక్షుడు షేక్ మాబు లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని కాశయ్య( లాయర్).డి చిన్న రామకృష్ణయ్య మౌలాలి కొప్పుల సుబ్బారెడ్డి దొడ్డ శేషాద్రి వెంకటేశ్వర్లు( చంటి) కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి తంగిరాల చెన్నారెడ్డి ( డీలర్) పి రామిరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన మహిళను పరామర్శించిన బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్) జిల్లా పరిధిలోని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ అనురాధ ను బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పరామర్శించారు. మడకశిర మండలం హెచ్. ఆర్. పాల్యం గ్రామానికి చెందిన ఓబులేష్ తన భార్య అయిన అనురాధ పై కొడవలితో విచక్షణ రహితంగా దాడి చేయడంతో గాయపడి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న శివరామకృష్ణ మడకశిర ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి ఆమె యోగక్షేమాలు తెలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగినది. అనంతరం సంబంధిత డాక్టర్ని కలిసి ఆరోగ్య వివరాలు తెలుసుకొని ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.





# పొట్టి శ్రీరాములు భారతరత్న ఇవ్వాలి అమరజీవి పొట్టి శ్రీరాములు పట్టణ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్

శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు కు భారతరత్న ఇవ్వాలని అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర శృతి పరిరక్షణ సమితి బాపట్ల పట్టణ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ అన్నారు ఆదివారం పొట్టి శ్రీరాములు 124 జయంతికి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు కమిటీ నాయకులు పాల్గొన్నారు,

# న్యూటన్ బెల్ టవర్ ఆవిష్కరణ



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: 40 లక్షల రూపాయలతో నిర్మించిన న్యూటన్ బెల్ టవర్ ను సంఘ సెక్రటరీ జె. క్రిస్టఫర్ అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించి అనంతరం దీని నిర్మాణమునకు పూర్తి ఆర్థిక సహకారమును అమెరికా నందు సాఫ్ట్వేర్ ఇంజనీర్( ఎన్.ఆర్. ఐ)గా పనిచేస్తున్న బాపట్ల సంఘ సభ్యులు, స్థానికులు తాడికొండ శామ్యూల్ జాన్సన్ కుటుంబ సభ్యులు ఆదివారము ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ కాపరులు: రెవరెండ్ :యం. పవిత్ర కుమార్, రాహుల్ దేవ్, కె.జె.వి. శుభకర్, టి.ప్రేమ్చంద్, దానియేల్, స్త్రీల సమాజ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల- కర్లపాలెం రోడ్డు ఏజీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగల ప్రభుత్వ భూములను కాపాడండి




శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: 29-3-2012న జాయింట్ కలెక్టర్ కోర్ట్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలి.బాపట్ల రైతు బజార్ ఎదురుగల బి.ఎస్.పి కార్యాలయం నందు భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో తూర్పు బాపట్ల పరిధి ఏజీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురు సర్వే నెంబరు 1402,3బి,1403,1ఏ,1సి,2ఏ,2బి, పార్ట్ 1407, 3%౧%,పడమర బాపట్ల 1391/92 నుండి 1397 తదితర సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూములపై నివేశన స్థలాల పట్టాలు 2011లో ఆనాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ఆనాటి అసైన్ కమిటీ చైర్మన్,%మీూా% గాదె వెంకటరెడ్డి ఆనాటి కలెక్టర్,ఆర్డిఓ, తాసిల్దార్ పట్టాలు ఇచ్చినారు. ఈ పట్టాలు ఇచ్చిన భూములలో తూర్పు బాపట్లలో, పేదలు,ఎస్సీ, ఎస్టీ, బీసీలు గత 11 సంవత్సరాలుగా గృహ నిర్మాణం చేసుకొని నివాసముంటున్నారు. ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీ పేరుతో కొనసాగుతున్న నివాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించకుండా గత వైసీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి అడ్డుకొని పేదలని వేధించారని అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ అన్నారు. నిరుపేదలని నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో ప్రజలను వేధించడం వలన వైసీపీ ఎమ్మెల్యే ని ఓడించారని అన్నారు. ఈ దుస్థితి సిట్టింగ్ ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ తెచ్చుకోవద్దని హితావు పలికారు. పేదలు నివాసముంటున్న కర్లపాలెం రోడ్డులోని ఏజీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీ నివాసుల భూమి ఖాళీ చేయాలని కొందరు వ్యక్తులు ప్రచారం చేయిస్తున్నారని నివాసులు భయపడుతున్నారు. ఈ విషయంపై గౌరవ ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నివాసులకి అండగా నిలవాలని విద్యుత్ సౌకర్యం కల్పించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. పడమర బాపట్ల పరిధిలో ప్రభుత్వ భూములలో ప్రస్తుత ప్రభుత్వం నివేశన స్థలాలు నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగిలిన ప్రభుత్వ భూములు భూమిలేని నిరుపేదలకు పంచాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ బాపట్ల ఇంచార్జ్ గుదే రాజారావు. వీధి వ్యాపారుల సంఘం బాపట్ల ప్రెసిడెంట్ నారాయణ. బాపట్ల డివిజన్ కార్యదర్శి మువ్వల పల్లవి, ప్రగతిశీల యువజన సంఘం బాపట్ల డివిజన్ ప్రెసిడెంట్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణకి త్యాగం మరో రూపం అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగుదేశం పార్టీ నాయకులు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మందపాటి ఆంధ్రయ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుర్లె రామ సుబ్బారావు, శిలం శ్రీనివాసరావు, చేజర్ల సతీష్, ఆడే వంశీ, శేలెంరాజు, ప్రసాదు, అంకాల శీను లక్ష్మీనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు,

## గాయపడిన మహిళను పరామర్శించిన బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ





శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్) : జిల్లా పరిధిలోని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ అనురాధ ను బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పరామర్శించారు. మడకశిర మండలం హెచ్. ఆర్. పాల్యం గ్రామానికి చెందిన ఓబులేష్ తన భార్య అయిన అనురాధ పై కొడవలితో విచక్షణ రహితంగా దాడి చేయడంతో గాయపడి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న శివరామకృష్ణ మడకశిర ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి ఆమె యోగక్షేమాలు తెలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగినది. అనంతరం సంబంధిత డాక్టర్ని కలిసి ఆరోగ్య వివరాలు తెలుసుకొని ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

## జాంబవ మహాసేన తరపున లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



శుభోదయం న్యూస్, మార్చి 16 రామన్నపేట మండలం: నీరునెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం అకాల మరణం పొందిందిన నోముల లక్ష్మమ్మ కుటుంబానికి 12000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల,ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి,నోముల చిరంజీవి ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు,చిప్పలపల్లి రవీందర్,నోముల నారాయణ,నోముల సుదర్శన్,ముత్యాల శివ, నోముల విష్ణు,నోముల నరసింహ,నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ (ఎటిఎస్) ప్రైవేటీకరణ




**ఇకనుంచి వాహన తనిఖీలకు భారీగా మూల్యం చెల్లించాల్సి వస్తున్నదా?**

**ప్రభుత్వ ఖజానాకి కోట్లలో నష్టం వాటిల్లె అవకాశం**

**గత ప్రభుత్వం చేసిన తప్పిదం కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నదా?**

**ప్రజల ప్రాణాలను అపాయంలో పడవేయనున్నదా?**

**దీని ద్వారా వీవీఐపీలకు కూడా పొంచి ఉన్న ప్రమాదం**

**బ్రేక్ ఇన్స్పెక్టర్లకి ముందు ముందు వాహనాన్ని తనిఖీ చేసే పని ఉండదా?**




విజయవాడ, శుభోదయం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ (ఏ టి ఎస్) ప్రైవేటీకరణ అంటూ వస్తున్న వార్తలు నిజమేనా అనిపిస్తున్నది. ఎందుకంటే ప్రస్తుత వాతావరణం అలాగే తలపిస్తున్నది. ప్రభుత్వ ఆర్టీవో ఆఫీసుల్లో తనిఖీలు నిర్వహించే ప్రధాన అధికారులు ఉంటారు. కానీ ఇప్పుడు ఎక్కడ ఎవరు నిర్వహిస్తున్నారు కూడా తెలియని పరిస్థితి ఉన్నది. కాబట్టి ఎక్కడ చూసినా ప్రైవేటు వ్యక్తుల చలామణి ఎక్కువైపోయింది. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ కనిపించడం లేదు. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకి కోట్లలో నష్టం వాటిల్లుతున్నదనితద్వారా ప్రభుత్వాదానికి గండిపడుతుందని చాలామంది నిపుణులు హెచ్చరిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని తప్పిదాలు చేసి ఆ ప్రభుత్వం తమ తప్పులను కప్పిపుచ్చేందుకు చాలానే శ్రమపడింది. ఇక ఇప్పుడు ఎటిఎస్ (ఆటోమెటెడ్ టెస్టింగ్ స్టేషన్స్) ప్రైవేటీకరణ వల్ల వచ్చే దుష్ఫలితాలు ఏమిటనగ వాహన యజమానులకు ఫిట్ నెస్ సర్టిఫికేట్ కు చెల్లించాల్సి ధర పెరిగిపోతుంది.జిల్లా నలుమూలల నుండి వాహనాలు ఎటిఎస్ సెంటర్ కు వెళ్ళి ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందడం కష్టతరమవుతుంది.ప్రభుత్వపరంగా ప్రైవేట్ ఎటిఎస్ సెంటర్ల పై ఎటువంటి నియంత్రణ ఉండదు. గుత్తాదిపత్య దోరణి పెరిగిపోతుంది. జవాబుదారితనం, పారదర్శకత ఉండే అవకాశం ఉండదు. ఎన్నో నాణ్యతా ప్రమాణాలు పరిశీలన, పరీక్షలు చేసి వాహన తయారీ అయిన తర్వాత రిజిస్ట్రేషన్ చేసే సమయంలో మోటార్ వాహన తనిఖీ అధికారి పరిశీలించి ధృవీకరించిన తర్వాత మాత్రమే వాహనం రిజిస్ట్రేషన్ అవుతుంది.కానీ అదే వాహనం కొన్ని సంవత్సరాలు ఉపయోగించిన తర్వాత వాహన ఫిట్ నెస్ చేసే సమయంలో మాత్రం మోటార్ వాహన తనిఖీ అధికారి అదే వాహనాన్ని పరిశీలించాల్సిన అవసరం లేదనడం ఎంతమాత్రం సముచితం కాదు. ఏ ఎటిఎస్ సెంటర్లో అయితే ఎటువంటి నాణ్యతా ప్రమాణాలు పరిశీలించకుండా ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందో అక్కడ వాహనదారులందరూ వెళ్ళి ఫిటెనెస్ చేసుకోవడం జరుగుతుంది.ఒక్కొక్క వాహనానికి ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో 43 పరీక్షలు చేయవల్సి ఉన్నది. కానీ ఆ 43 లో 8 పరీక్షలు మాత్రమే మిషనరీ పై చేస్తారు. మిగతా 35 పరీక్షలు జవాబుదారితనంతో ప్రైవేట్ ఉద్యోగులు చేసే అవకాశం తక్కువ.ఒక్క పోస్ట్ మార్టమ్ చేయాలంటే ఒక్క ప్రభుత్వ వైద్యుడు, ఒక ల్యాండ్ సర్వే చేయాలంటే ప్రభుత్వ సర్వేయర్, ఒక రోడ్డుకు సంబందించిన రిపోర్ట్ జారీ చేయాలంటే ప్రభుత్వ ఇంజనీర్ మరియు ఒక విమానానికి లేక ఒక ఓడను ఫిట్ నెస్ ను ధృవీకరించాలంటే ప్రభుత్వ ఇంజనీర్ లు మాత్రమే చేస్తున్నారు కదా కానీ వాహనాలకు మాత్రం ప్రేవట్ వ్యక్తులచేత ఫిట్ నెస్ సర్టిఫికెట్లు జారీ చేయడం ప్రజల ప్రాణాలను, రహదారులు ఉపయోగించే వారి ప్రాణాలను ఫణంగా పెట్టడం కాదా? అది ఎంతవరకు సబబు ?.ఎటిఎస్ సెంటర్స్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్లు జారీ చేయడం కారణంగా రహదారి ప్రమాదాలు తగ్గుతాయని ఎలా చెప్పగలుగుతారు?మెకానికల్ లోపాలు వల్ల వాహన ప్రమాదాలు వన్ పర్సంట్ కంటే తక్కువ జరుగుతున్న విషయం యాక్సిడెంట్ గణాంక నివేదికలు తెలియజేస్తున్న విషయం వాస్తవం కాదా?. గత ఐదారేళ్ళ నుండి ప్రైవేట్ ఎటిఎస్ సెంటర్స్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్లు వాహనాలకు జారీ చేస్తున్న రాష్ట్రాలైనా గుజరాత్ మరియు రాజస్థాన్ లలో యాక్సిడెంట్ లు ఎంతవరకు తగ్గాయనేది జగమేరిగిన సత్యమే కదా?వాహనాన్ని నడుపుతున్నపుడు ఆ డ్రైవర్ యొక్క వైఖరి కారణంగాను, అలసిపోవడం కారణంగాను, నిద్రమత్తు కారణంగాను మరియు వాహనాలను ఓవర్ టెక్ చేసే సమయంలో ఎక్కువ యాక్సిడెంట్ లు జరగడం అనేది ఎన్నో గణాంకాలు, నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి కదా? వాహనాలను నడిపే సమయంలో వాహన డ్రైవర్లు తగినంత మంచినీరు సేవించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతాయని సైంటిఫిక్ స్టడీస్ లో నిర్ధారణ అయిన విషయం విదితమే కదా? వాహన యజమానులతో సరైన సత్సంబంధాలు లోపించడం వల్ల తుఫాన్లు,వరదల (1200 ట్రాక్టర్లు విజయవాడ బుడమేరు వరదలకు సమకూర్చడం అందరికి తెలిసిన విషయమే కదా)వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎన్నికలు, వివిఐపి విజిట్స్ సమయాల్లో వాహనాలను సమకూర్చడం ఎంతో క్లిష్టతరమవుతుంది.ఏదైనా వాహనం ప్రమాదానికి గురైనపుడు మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఆ వాహనాన్ని తనిఖీ చేస్తారు కదా? అపుడు కూడా అయా వాహనాలను ప్రైవేట్ వ్యక్తులు తనిఖీ చేయవచ్చా? అలాగే ప్రైవేట్ వ్యక్తులు ఇచ్చిన ఫిట్ నెస్ న్యాయస్థానాల్లో ఎలా చెల్లుబాటు అవుతుంది? ప్రధాని మంత్రి లాంటి అత్యంత ప్రముఖ వ్యక్తులు ఏదైనా రాష్ట్రాన్ని సందర్శించే సమయంలో వాడే వాహన శ్రేణిని (కాన్వాయ్) కూడా మోటార్ వాహనాల తనిఖీ అధికారి సర్టిఫై చేయాల్సిన విషయం విదితమే కదా? మరి అలాంటి మోటార్ వాహనాల తనిఖీ అధికారి అదే వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్స్ ఇవ్వడానికి మాత్రం ఎందుకు పరిగణన లోకి తీసుకోరు? ఏదైనా ఒక కొత్త ఔషధం మార్కెట్ లో విడుదల చేయాలంటే ప్రభుత్వ ల్యాబ్ ల్లో పరీక్షించిన తర్వాతనే ఔషధ నియంత్రణాధికారులు అనుమతించిన తర్వాత మాత్రమే విడుదల చేస్తారు కదా?ప్రపంచానికి పెద్దన్నలాంటి అమెరికా లాంటి అగ్రదేశాల్లో కూడా ప్రైవేట్ రంగంలో ఎఫ్ డి ఎ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) సంస్థలు లేవు కదా?వోక్స్ వ్యాగిన్ లాంటి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కారు తయారీ కంపెనీ కూడా కాలుష్య నివారణ ప్రమాణాల విషయంలో ప్రజలను, టెస్టింగ్ ఏజన్సీలను తప్పుదోవ పట్టించిన విషయం మనందరికి తెలిసిందే కదా? మరి అలాంటపుడు చిన్న చిన్న సంస్థలైనటువంటి ఎటిఎస్ సెంటర్లు నుండి అత్యున్నత ప్రమాణాలు అన్ని విషయాలలో ఆశించడం నేతి బీరకాయలో నెయ్యి అన్న చందంగా అవుతుంది కదా? ప్రభుత్వము చేయాల్సిన మోటార్ వాహన పన్ను వసూలు భాధ్యత ప్రైవేటు డీలర్లు కు అప్పగించడం వలన విజయవాడ ,రాజమండ్రి లలో కొన్ని వందల కోట్ల రూపాయలు ప్రజల ధనం రాధ మాధవ్ టొయోటా వారు ఏమిచేసారనే విషయము అందరకు తెలిసిన విషయమే కదా? ఈ మధ్యన అదే వాహన డీలర్లు బి హెచ్ భారత్ రిజిస్ట్రేషన్ వాహనాల విషయంలో షుమారు 800 వాహనాలకు పన్ను తక్కువగా కట్టటానికి ఏటువంటి దొంగ ఫోర్జరీ పత్రాలను ఉపయోగించి కొన్ని పదుల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వచ్చేటట్లు గా చేసినది ఆ విషయము ఎంక్వైరీ నడుస్తున్నది జగమెరిగిన సత్యం కదా? ఇప్పుడు ప్రైవేటు వాహన డీలర్లు దగ్గర నడుస్తున్న వాహన టెంపరరీ రిజిస్ట్రేషన్ సమయములో తప్పనిసరిగా చేసే వాహన ఇన్సూరెన్స్ విషయములో ఇన్సూరెన్స్ కంపెనీల వారి దగ్గర నుండి కమిషన్ రూపంలో కొన్ని వందల దగ్గరి నుండి వేల రూపాయలు డీలర్లు పొందటానికి గను ఇన్సూరెన్స్ ప్రీమియం ఎంతో ఎక్కువగా చెల్లించేటట్లుగా వాహన కొనుక్కునే వారిని తప్పుదోవ పట్టించి షుమారుగా ప్రతి సంవత్సరము ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు కష్టార్జితాన్ని 1000 కోట్ల రూపాయలు డీలర్లు ఇన్సూరెన్స్ కంపెనీలు పంచుకోవటము నిజము కాదా? ఇది ఎందుకు జరుగుతోంది అనే విషయము ఎప్పుడైనా ఎవరైనా ఆలోచించారా? ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేసే రవాణా వాహనాలలో ఉండే బ్రేకింగ్ సిస్టమ్,సస్పెన్షన్ సిస్టమ్, ట్రాన్స్మిషన్ సిస్టమ్,ఎలక్ట్రికల్ సిస్టమ్,స్టీరింగ్ సిస్టమ్ మరియు ఇప్పుడు కల డీజిల్ పెట్రోల్ వాహనాలకు పొల్యూషన్ కంట్రోల్ లాంటి ఎన్నో వ్యవస్థలను ప్రైవేటు యాజమాన్యాలతో నడిచే ప్రైవేటు ఎ టి ఎస్ సెంటర్ లలో కరెక్ట్ గా చెక్ చేయటము జరుగుతుంది అనే విషయము ప్రైవేటు యాజమాన్యాలతో నడిచే పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్ చూసినపుడు మనకు అర్థము అవుతుంది కదా? మన ప్రక్క రాష్ట్రాలైన ఒరిస్సా లో ప్రభుత్వ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు కరెక్ట్ గా ఫిట్నెస్ ఎంతోకాలం నుండి ఇస్తున్నారని మనకు తెలుసుకదా?అలాగే తెలంగాణ లోనూ కర్ణాటక లోనూ మహారాష్ట్రలోని కొన్ని వందల కోట్ల రూపాయల బడ్జెట్ తో ప్రభుత్వ రంగములో ఎ టి ఎస్ సెంటర్ లు ప్రతిపాదించిన విషయము ఒక్కసారి పరిశీలిస్తే ఎవరికైనా తెలుస్తుంది కదా? ప్రపంచములో బహుశా ఎక్కడ కూడా ఇలా ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉండే ఇలాంటి ఎ టి ఎస్ లు ప్రైవేటీకరణ ఎక్కడ ఉండి ఉండదు కూడాను.ఏదయినా ఒక మ్యూజిక్ ప్లేయర్ ,మొబైల్ ఫోన్ ,మైక్రోవేవ్ ఓవెన్,టెలివిజన్,ప్రింటర్,కాపీయర్ , లెత్ మెషీన్ లేక మరేదైనా మెషీన్ కానీ తయారు చేసినపుడు దాని మానువల్ తయారు చేస్తారు కానీ ఎ టి ఎస్ ల ఎలా పనిచేస్తాయి,వాటి టాలరెన్స్ లు ఏమిటి ,వాటిమీద ఒక్కొక్క పరీక్షకు ఎంత సమయం పడుతుంది ,అవి సరిగా పనిచేయక పోతే ఏమి చేయాలి అనే విషయాలు కూడా ఎవ్వరికీ తెలియదు అందుబాటులో కూడా లేవు ఈ విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరము లేదా? బహుశా కొద్దికాలం తరువాత ప్రైవేటు పోలీసులు,ప్రైవేటు పోలీసు స్టేషన్లు,ప్రైవేటు ఫోరెన్సిక్ లాబ్లు ,ప్రైవేటు న్యాయస్థానాలు కూడా వస్తాయి కాబోలు,కనుక ఆంధ్ర ప్రదేశ్ ప్రజలారా పారాహుషార్ పారాహుషార్ . ప్రభుత్వము ఒక్కసారి ఈ పైన చెప్పిన విషయాలన్నీ సమగ్రంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉండేటటువంటి ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాన్ని ప్రజలకొరకు ఎ టి ఎస్ సెంటర్ విషయములో తీసుకోవటం ఎంతో అవసరం, సముచితం కూడాను ముఖ్యముగా ప్రజల వలన ప్రజలు కొరకు ఏర్పడిన ప్రభుత్వాలకు అది తప్పనిసరి ఈ సమస్యలును వెంటనే దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు బ్రేక్ వేసే నిర్ణయం తీసుకోవాలని మోటార్ వెహికల్ వినియోగదారులు కోరుతున్నారు.

## శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించిన..... గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



శుభోదయం న్యూస్, మార్చి16 రామన్నపేట మండలం: వెల్లంకి గ్రామంలో ఆదివారం రోజున శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించిన గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో వెల్లంకి గ్రామ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ వరికుప్పల బాబురావు,ఎడ్ల నరేందర్ రెడ్డి,ఎడ్ల కృష్ణారెడ్డి,వరికుప్పల శంకరయ్య,వరికుప్పల సత్తయ్య,వరికుప్పల శ్రీశైలం,వరికుప్పల గోవర్ధన్, వరికుప్పల విజయ్ వరికుప్పల కాశిరాం, వరికుప్పల భాస్కర్,పాశం సతీష్ రెడ్డి,ఈసం ప్రభాకర్ రెడ్డి,పిట్ట మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## కంసాలి నంజుండప్ప కుటుంబాన్ని స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలి బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ





శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్) : మడకశిర మండలం మెలవాయి గ్రామంలో నిరుపేదగా జీవిస్తున్న కంసాలి నంజుండప్ప కుటుంబం ఇల్లు నిర్మాణం కోసం స్వచ్ఛంద సంస్థలు సహాయపడాలని, ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నామని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మెలవాయి గ్రామంలో నిరుపేదగా ఉన్న నంజులప్ప కుటుంబాన్ని ఆదివారం హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ కలిసి వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్నారు. ఓ చిన్న పూరె గుడిసెలో నివసిస్తున్నారని తెలుసుకోవడం జరిగింది. నంజుండప్ప భార్య రుద్రాణి మానసిక వైకల్యంతో ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడుతున్నాడంతో పాటు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అయితే కూలి మీద ఆధారపడి జీవించే ఈ కుటుంబం లో మొత్తం నలుగురు సభ్యులు చిన్న పూరి గుడిసెలో జీవిస్తున్నాడు ఆ కుటుంబ స్థితిగతులు చూస్తే నేటికీ ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నారని ఎంతో బాధ కలిగిందన్నారు. నిరుపేదలను ప్రభుత్వము స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ కుటుంబాన్ని ఆర్డిటి సంస్థ ఆదుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

## హనుమాన్ జంక్షన్ లో అమరజీకి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘననివాళి



నూజివీడు ప్రతినిధి మార్చి 16. శుభోదయం న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం హనుమాన్ జంక్షన్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన త్యాగం మరువలేనిదని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొనకళ్ళ రాజశేఖర్ అన్నారు, ఈ కార్యక్రమంలో గార్లపాటి రామకృష్ణ, కృష్ణా జిల్లా మహిళా విభాగం కోశాధికారి మిట్టపల్లి పద్మ లలిత, కొనకళ్ళ ధనలక్ష్మి ఇ సి మెంబర్ తవ్వా పూర్ణ చంద్రరావు,చామర్తి రాంబాబు, సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ వెత్స వెంకటేశ్వరరావు, నారికమిల్లి ప్రసాద్ , కంభంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన... తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి...




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలి బీసీ కాలనిలో ఎస్ఐ కృష్ణ మూర్తి ఆదివారం ట్రాఫిక్ రూల్స్, సారా, తదితర వాటి పై ప్రజలుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అదేవిధంగా ఆ సాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని వారికి తెలిపారు. అదేవిధంగా గొడవలకు దూరంగా ఉండాలన్నారు. ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై తమకు ఫిర్యాదు చేస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్.

(శుభోదయం న్యూస్) : నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికి ఆల్ ది బెస్ట్. పదవ తరగతి ఫలితాలే జీవితంలో ఉన్నత చదువుకు తొలి మెట్టు. మీరందరూ పరీక్ష హాల్ కు ముందుగానే చేరుకోండి. మీ తల్లిదండ్రుల కష్టాలను, ఉపాధ్యాయుల శ్రమను, మీ భవిష్యత్తును గుర్తు చేసుకుని ఎలాగైతే పరీక్షలకు సన్నద్ధమయ్యారో అదే విధంగా పరీక్షలు ఎలాంటి ఒడిదుడుకులకు, ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా రాయండి.అందరూ విద్యార్థులకు మరోమారు ఆల్ ది బెస్ట్. డాక్టర్. ఆదిమూలపు సురేష్ మాజీమంత్రి, వైస్సార్సీపీ రాష్ట్ర పి ఏ సి సభ్యులు కొండేపి నియోజకవర్గం ఇంచార్జ్

## పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్..



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) : హిందూపురం నియోజకవర్గం లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు రేపు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు. అందరూ చక్కగా పరీక్షలు రాయాలని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోండి. ఎటువంటి ఒత్తిడికి గురికావద్దు. ఇన్నాళు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇది. ప్రశాంతంగా ఉండండి. సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయండి. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, సౌకర్యాలు అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ ఒత్తడికి గురికాకుండా పరీక్షలు రాయాలని కోరుకున్నారు .

## కాకుల మర్రి లక్ష్మణ బాబును విమర్శించే స్థాయి మీకు లేదు ఎండి అప్సర్ పాషా..జాడి రాంబాబు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):అన్న అంటే నేను ఉన్నా అనే వ్యక్తి కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గుణం ఉన్న వ్యక్తి కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటురునాగారం జెడ్పిటిసి జనరల్ వస్తే పార్టీ కోసం తనకు అవకాశం ఉన్న ఆ సీటును త్యాగం చేసిన వ్యక్తి అంత గొప్ప మనసున్న మహారాజు అలాంటి వారిని పట్టుకుని మీరు విమర్శిస్తే సహించేది లేదు మీలాంటి స్వార్థ రాజకీయ నాయకులు లక్ష్మణ్ బాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు ఎందుకంటే నీవు నేతకాని కులం సంఘాల పేరు చెప్పి లక్ష్మణ్ బాబు దగ్గర డొనేషన్ అడిగినావు అడిగిన వెంటనే నీకు డొనేషన్ ఇవ్వడం జరిగిందిఅంటే లక్ష్మణ్ బాబు గుణము ఎలాంటిదో చూసినావునీవు అలాంటి వారిని పట్టుకుని నీవు విమర్శించడం పద్ధతి కాదు నీవు 2018 సంవత్సరంలో టీడీపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి వెంబటే సర్పంచ్ టిక్కెట్టు తీసుకొని పోటీ చేయడం జరిగింది అంటే నీలాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో లేరా నీ స్వార్థ రాజకీయాల కోసము పార్టీలో చేరి సర్పంచ్ గా పోటీ చేసి ఓటమిపాలయ్యావు మళ్లీ వెంబటే నీ స్వార్థ రాజకీయం కోసము మీ సోదరి అయిన జనగం సమ్మక్క ఎంపీటీసీ టికెట్ ఇప్పించి ఎంపీపీ చేశావు కానీ నేనే ఎంపీపీ అని మండలం మొత్తం గొప్పలు చెపుకుంటా తిరిగినవు మళ్ళీ 10 లక్షల దళిత బంధు కారు తీసుకున్నావు నీలాంటి స్వార్థ నాయకులకు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విమర్శించే హక్కు లేదు కన్నాయిగూడెం మండలంలో ఎంపీపీ అని చెప్పుకుంటా తిరిగిన కానీ ఒక్క కార్యకర్త కైనా ఒక రోడ్డు గానీ ఒక పని కానీ చిన్న సహాయం గాని ఎక్కడైనా చేసినవా కన్నాయిగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐనా ఒక గంటకు నిన్ను మళ్ళీ అధ్యక్షులు ఓద నుండి తీసివేయడం జరిగింది మీ కాంగ్రెస్ పార్టీ అప్పుడే నీవు ఎంత పెద్ద నాయకునివో అందరికీ అర్థమైంది నీవు నీచ రాజకీయాలు మానుకో లక్ష్మణ్ బాబు గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదుమా బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ములుగులో ఎవరికి లేదుజాడి రాంబాబు ఎండి అప్సర్ పాషా పెట్టిన పోస్టులు లక్ష్మణ్ బాబుకి క్షమాపణ చెప్పి వెంటనే వెనక్కి తీసుకోవాలిమీ ఎమ్మెల్యే మంత్రి సీతక్క గురించి లక్ష్మణ్ బాబు చెడుగా ఏమి మాట్లాడలేదు మీరు వారిని రాజకీయంగా ఉనికి చాటడం కోసం మాత్రమే లక్ష్మణ్ బాబు మీద విమర్శ చేయడము మంచి పద్ధతి కాదు కన్నాయిగూడెం మండలం సోషల్ మీడియా కావిరి అంజన్ రావు నేత

## మంత్రి వర్యులు సీతక్క గురించి మాట్లాడే అర్హత మీకు లేదు లక్ష్మణ్ బాబు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): శనివారం రోజు మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క మీద మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దొర కర్రీ నాగేంద్రబాబు ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్.- కరోనా కష్ట కాలంలో కానరాని దొర 10 సంవత్సరాల కాలంలో ఇసుక దందా,దోపిడీ చేసిన మీరు మా సీతక్క మీద మాట్లాడుతుంటే సిగ్గుగా ఉంది గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా ములుగు నియోజకవర్గాన్ని , ఏటూరు నాగారంలోని ప్రజాలను పట్టించుకున్న దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా చెప్పండి ఈరోజు నా మా సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం మీకు మంచిది కాదు మంత్రి గా ఉండి ఏం చేస్తున్నారు అని అంటున్నారు కదా మీరు. సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మీ కళ్ళకు కనిపిస్తలేవ లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం కు 6.5 కోట్లతో బస్సు డిపో మంజూరైంది మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ వచ్చింది ఏటూరు నాగారం నుండి రామన్నగూడెం వరకు రోడ్డు పడింది మంగపేటకు 10 కోట్లతో కన్నాయి గూడెం కు 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి కొండాయి బ్రిడ్జి కి 16 కోట్ల నిధులు పెంచి ట్రెండర్ ప్రక్రియ జరుగుతుంది వరదల్లో కొండాయి ప్రజలు కొట్టుకు పోతున్నప్పుడు మీరు ఏ బంగ్లాల్లో, ఏ దోపిడీ కార్యక్రమంలో ఉన్నారు అప్పుడు ఇప్పుడు బాగా మాట్లాడుతున్నారు .ప్రజలకు ఉపయోగాపడే పనులలో భాగస్వాములై ఉండండి కానీ మంచి చేసే వారిమీద పడి ఎడవంకండి, ఏకైన మీ బుద్ధి మానుకొని ఉంటే మంచిది లేకుంటే తాగు చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు ...

## కమల హాస్పిటల్ పిర్జాదిగూడ సహాయ సహకారాలతో ఉచిత వైద్య శిబిరం







తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు ( శుభోదయం న్యూస్): గాయత్రి నగర్ ఫేస్ 1 కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా మన గౌరవ మేడ్చల్ ఇంచార్జ్ టి పి సి సి అధికార ప్రతినిధి వజ్రేష్ యాదవ్ మరియు కాలనీ కంటెస్టెంట్ కార్పొరేటర్ హరినాథ్ రెడ్డి మరియు కార్పొరేటర్ లతరామచంద్రారెడ్డి సత్యం రెడ్డి పాల్గొన్నారు.జనరల్ ఫిజీషియన్ ,గైనకాలజిస్ట్ పల్మనాలజీ, ఆర్థోపెడిక్ , ఫిజియోథెరపీ మరియు ఉచిత పరీక్షలు బీపీ షుగర్ మరియు కంటి వైద్య పరీక్షలు చేశారు సుమారు 250 పేషంట్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మార్కెటింగ్ మేనేజర్ నవీన్ కుమార్ ,ఉపేందర్ మరియు కాలనీ ప్రెసిడెంట్ లింగరాజు జనరల్ సెక్రటరీ మధు యాదవ్ ,వైస్ ప్రెసిడెంట్ జవహర్ సింగ్,పద్మావతి ,జహంగీర్ ,సత్యనారాయణ,శ్రీనివాసరెడ్డి,సందీప్ ,భాస్కరరావు,కాలనీ పెద్దలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరం సహకరించిన వారందరికీ ధన్యవాదాలు.

## హుజురాబాద్ లో అంతర్ జిల్లా సీనియర్ హాకీ ఛాంపియన్షిప్ పోటీలు



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : ఈరోజు హుజూరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్ హాకీ ఛాంపియన్షిప్ పోటీల కార్యక్రమంలో పాల్గొని వరంగల్ రంగారెడ్డి మధ్య ఇరుజట్ల మధ్య జరిగిన మ్యాచ్ ను తిలకించిన హనుమకొండ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు సోదా రామకృష్ణ వారితో పాటు సెక్రటరీ సయ్యద్ ఉస్మాన్ పరమేశ్వర్ గారు,చోటు సింగ్ టీం కోచ్ హుస్సేన్ బొజ్జం రాకేష్ ఈ పోటీలో ఆరు ఒకటి తేడాతో వరంగల్ జిల్లా జట్టు రంగారెడ్డి జిల్లా జట్టుపై విజయం సాధించింది అసోసియేషన్ సభ్యులందరూ కూడా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి ఇదే స్పూర్తితో చివరి దశ వరకు ఉండి ప్రథమ స్థానంలో నిలవాలని శుభాకాంక్షలు తెలియజేసినారు

## బీర్కూర్ లో బట్టల దుకాణం ప్రారంభించిన మాజీ ఎంఎల్ఏ ఎండల లక్ష్మీనారాయణ



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో భాజపా కార్యకర్త పట్టేపు గజేంద్ర యొక్క నూతన బట్టలదుకనం ప్రారంభించిన భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంఎల్ఏ ఎండల లక్ష్మీనారాయణ.అనంతరం ఇటీవల బీర్కూరు మండల కేంద్రంలో అగ్నిప్రమాదం లో 3 ఇండ్లు కాలిపోయిన విషయం తెలుసుకొని వారికి పరామర్శించడం జరిగింది. అలాగే ఇటీవల కిష్టాపూర్ గ్రామంలో భాజపా కార్యకర్త నవీన్ తండ్రి అకాలమరణం చెందిన వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాజపా మండల అధ్యక్షులు నాగేలా సాయికిరణ్,యోగేష్,వడ్ల బస్వరాజు,బిరుగొండ కార్యకర్తలకు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రం కమప్ప చౌరస్తా లో బారస ఎంఎల్ఏ జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇటీవల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వెంటనే జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు,శశి కాంత్,బాయిని శంకర్,మాజీ ఎంపీటీసీ సందీప్, కాంత్ రెడ్డి, హైమద్,సనేపు గంగారం కార్యకర్తలు పాల్గొన్నారు

## దుబ్బాక గ్రామ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు నిరసన దీక్ష




శుభోదయం న్యూస్, మార్చి 16 రామన్నపేట మండలం : దుబ్బాక గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామంలో దీర్ఘకాళికంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది.ఈ దీక్షలో కూర్చున్న గ్రామ నాయకత్వానికి దండలు వేసి అనంతరం మాట్లాడుతూ గ్రామ పరిధిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,పింఛన్లు అందించి ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు.ఆలాద్రి నుండి గ్రామ అంగన్వాడి కేంద్రం వరకు రోడ్డు గుంతలమయంగా మారింది కాబట్టి వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలి,దుబ్బాక నుండి జనంపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలి,నీర్నెంల, కొత్తగూడెం,దుప్పల్లి రోడ్లని మెటల్ రోడ్లుగా మరమత్తు చేయాలని అన్నారు అలాగే ఖాళీగా ఉన్న అంగన్వాడి, పోస్టులను భర్తీ చేయాలని, మరియు నిరూపయోగంగా ఉన్న గోపాల మిత్ర భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని వారు అన్నారు.అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజి నిర్మాణం చేయాలి.మార్కెట్ యార్డుకు శాశ్వత స్థలాన్ని ఏర్పాటు చేయాలి.బెల్టు షాపులను నియ%శీ%త్రించి, రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు బిటి రోడ్డును పునఃనిర్మించి బస్సును పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.మండల ప్రజా సమస్యలపై జరిగే పాదయాత్రలో దుబ్బాక గ్రామ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెలతామని పరిష్కరించకుంటే ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు నీల అయిలయ్య,మాజీ ఉప సర్పంచ్ మేడి గణేష్,శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్,సీనియర్ నాయకులు గట్టు నర్సింహా, గట్టు గోపయ్య,డి.వై.ఎఫ్.ఐ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు గుండాల అనీల్,గాదె రాజ్ కుమార్,శాఖ సహాయ కార్యదర్శి కంబాలపల్లి మత్స్యగిరి,గాదె పరమేష్,కంబాలపల్లి శ్రీశైలం,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,గట్టు మహేష్, కొమ్ము నాగరాజు,జ్యోతి బసు,శివ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిపల్లి కాల్వ కల్వవర్టులు పునః నిర్మించాలి: సిపిఎం



శుభోదయం న్యూస్, మార్చి 16 రామన్నపేట మండలం: కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డి పల్లి కాల్వపై నాసిరకంగా నిర్మించిన కల్వర్టులను పునఃనిర్మించి ఫీడర్ ఛానల్ ద్వారా కొమ్మాయిగూడెం చెరువు నింపాలని సిపిఎం శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్మారెడ్డిపల్లి కాల్వను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ కాల్వపై గతంలో నిర్మించిన కలవర్టులు నాసిరకంగా నిర్మించగా శిదిలావస్థకు చేరి కూలి పోయాయని తెలుపుతూ గ్రామం మీదుగా ధర్మారెడ్డి పల్లి కాల్వ పోతున్న చెర్వులోకి ఫీడర్ ఛానెల్ లేకపోవడజంతో తరచూ క్రింది గ్రామాల రైతులతో వివాదాలు జరుగుతున్నాయన్నారు. కాల్వలోకి నీరు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండి పోతున్నాయి.కాబట్టి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ.సిపిఎం మండల వ్యాప్తంగా చేసే ప్రజా చైతన్య పాదయాత్రలో ధర్మారెడ్డిపల్లి కాల్వ బాధిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొట్లచెరువు నాగయ్య,ఎర్ర రవీందర్,అంతటి నరసింహ, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం,శానగొండ రాము, జల్లెల మల్లేశం,ఆకిటి మల్లేశం,ఆకిటి శ్రీను, అవనగంటి శేఖర్,దావనూరి ప్రశాంత్,జల్లెల నాగరాజు, జల్లెల శివకుమార్,గోలి ఉత్తేజ్,జాల నరసింహ, తీర్వాల లింగయ్య,కొండగడప నాగేష్,కొండగడప శేఖరు, మోటే శీను,పర్ని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి, శంకుస్థాపన!'...



వరంగల్ జిల్లా, (శుభోదయం న్యూస్ ): మార్చ్ 16: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవ్వాళ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్లో పర్యటిం చారుఈ సందర్భంగా రూ. 800 కోట్ల అభివృద్ధి పను లకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘా లకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు. వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజా పాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభలో దాదాపు 50 వేల మంది హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పాల్గొన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేశారు.ఈ సందర్భంగా నియోజ కవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించారు. దీంతో పాటు.. రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్ల తండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.45. 5 కోట్లతో ఘన్పూర్ లో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు, రూ.5.5 కోట్లతో ఘన్పూర్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు వంటి పనుల్లో పాల్గొన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్ఘన్పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదేల రామారావు (శుభోదయం న్యూస్): ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు లావణ్య వేణు గౌడ్ దంపతుల ఏకైక కుమార్తె సుష్మ-ప్రశాంత్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన వధూవరులు ముందు ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జయంత్ లాల్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్టిఐ కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్,మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు,రవ్వ శివప్రసాద్,బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,పోగుల యాదగిరి,వేముల సురేష్, బత్తిని రాజశేఖర్,పిసాల సాంబయ్య, కందకట్ల రమేష్, వేముల సాయి రెడ్డి, రేచర్ల నరేష్, ముదేరా గోపాల్, బండి శ్రావణ్ కుమార్,భూత్ అధ్యక్షులు బత్తిని వీరస్వామి, నకినబోయిన రమేష్,బత్తిని రాజశేఖర్,మాదిరెడ్డి సురేందర్, వజ్ర రవికుమార్,బొల్లికొండ వెంకటేశ్వర్లు,మంగ మల్లికార్జున్, రామకృష్ణ,యర్రం రాంబాబు, ముద్దేర గోపాల్,చెంచు రవి, ఊరు గుండా రాకేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వన్నాల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ గవర్నర్ విద్య సాగర్ రావు




తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): అటల్ బిహారి వాజపేయి జి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ నగరానికి విచ్చేసిన మాజీ గవర్నర్ విద్య సాగర్ రావు సమావేశం అనంతరం లిమాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు సతీమణి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ గారి తల్లి, వన్నాల విజయలక్ష్మి గారు ఇటీవల పరమపదించిన సందర్భంగా ఈరోజు హన్మకొండ అడ్వకేట్స్ కాలనీలోని వారి స్వగృహంలో కీ.శే. విజయలక్ష్మి చిత్రపటానికి మాజీ మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డా. రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోలన్ సంతోష్ రెడ్డి, కార్పొరేటర్ రావుల కిషన్, మాజీ జడ్పీ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, నాగపూరి రాజమౌళి, రాజయ్య, గుగులోత్ స్వరూప మరియు తదితర సీనియర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# మగ పిల్లలకు సంస్కారం నేర్పిద్దాం మహిళా దినోత్సవ సభలో మంత్రి సవిత

### వివిధ రంగాలకు చెందిన 25 మందికి మహిళా శిరోమణి అవార్డులు

### వెల్లి విరిసిన మహిళా చైతన్యం స్ఫూర్తిదాయకం రక్తదాన శిబిరం

### శక్తి యాప్ ప్రారంభించిన మంత్రి సవిత, మాజీ మంత్రి ఎమ్మెల్యే సునీత, ఎస్పీ రత్న





శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్): ఆడపిల్లల రక్షణ,భద్రత కావాలంటే ముందుగా తల్లిదండ్రులు మగ పిల్లలకు తప్పకుండా సంస్కారం నేర్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత సూచించారు. ఆదివారం పెనుకొండ పట్టణంలోని మార్కెట్ యార్డులో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సవిత ,విశిష్ట అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా ఎస్పీ రత్న, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప అనుపాటి, త్రిపుర రిసార్ట్స్ అధినేత, సామాజిక సేవకులు కే.గోపీనాథ్, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నేటి సమాజంలో బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అడ్డుకోవాలన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తుండడం అభినందనీయమన్నారు. మహిళలను వేధించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మగ శిశువుకు జన్మనిచ్చిన ప్రతి తల్లి చిన్నప్పటి నుంచే వారికి సంస్కారాన్ని నేర్పాలన్నారు. అప్పుడే స్త్రీల పట్ల సమాజంలో గౌరవభావం పెరుగుతుందన్నారు. జిల్లాలో మహిళా చైతన్యం, రక్షణ కోసం జిల్లా ఎస్పీ రత్న తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని కొనియాడారు. రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత మాట్లాడుతూ పెనుకొండ ప్రాంతం మహిళా చైతన్యానికి పెట్టింది పేరన్నారు. ఎంతోమంది ధీర మహిళలు అనేక సంక్షోభాల్లో ధైర్యంగా ముందుకొచ్చి తమ కుటుంబాలకు అండగా నిలబడ్డారన్నారు. ప్రతి బాలిక విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు సామాజిక చైతన్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నైతిక విలువలతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ ఆపద సమయాల్లో మహిళలు శక్తి యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో అయినా శక్తి టీం సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను రక్షిస్తుందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో బాలికలు, మహిళల భద్రత కోసం అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మహిళలను వేధిస్తే ఏ స్థాయి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత, ఎస్పి రత్న, ఎమ్మెల్యే సునీత కలిసి తమ మొబైల్ ఫోన్లను ఆపరేట్ చేస్తూ,





### సభకు హాజరైన మహిళలచే శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించారు.

సభాధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ ఆధునిక మహిళలు చరిత్రను తిరగ రాస్తారని, మహిళా లోకంలో మరింత ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా రచయితల సంగం ఆధ్వర్యంలో ఇలాంటి చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని పెనుకొండ తో పాటు జిల్లాలోని మహిళలందరూ పెంపొందించుకోవాలని కోరారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో నిలిచిన మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎస్పీ రత్న, ఆర్డిఓ సువర్ణ మొదలైన మహిళా మణులే నేటితరం మహిళలకు ఆదర్శమన్నారు. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ ధైర్యమే రక్షణ కవచంగా చదువే లక్ష్యంగా బాలికలు ముందడుగు వేయాలన్నారు. షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప అనుపాటి మాట్లాడుతూ గొప్ప గొప్ప మహిళల స్ఫూర్తితో తమ జీవితాలను సగటు మహిళలు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. మహిళలు, బాలికలకు చేయూతనందించేందుకు తమ ట్రస్ట్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయశ్రీ, కోగిరా జయచంద్రా,ఎంక్యాప గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ కలీముల్లా,పెను కొండ ఘనగిరి లలిత కళా పరిషత్ అధ్యక్షులు మాధవ నాయుడు, జిరసం సభ్యులు జయసింహ,నరేంద్రరెడ్డి, డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, ఉమర్ ఫరూక్, సత్యనిర్ధారన్, కార్యక్రమం నిర్వాహకులు సమాజ సేవకులు సీనియర్ జర్నలిస్ట్ పోతులయ్య, సమాజ సేవకులు జర్నలిస్ట్ క్రిస్టఫర్,హాలీమా, లక్ష్మీశ్యాం తదితరులు పాల్గొన్నారు.

### వివిధ రంగాలకు చెందిన 25 మంది మహిళలకి మహిళా శిరోమణి పురస్కారాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎస్పి రత్న చేతులమీదుగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న 25 మంది మహిళలకు మహిళా శిరోమణి పురస్కారాలను ప్రదానం చేశారు. పి. సువర్ణ (ఆర్.డి.ఓ, పుట్టపర్తి), డా. వి.రజిత(అసిస్టెంట్ డైరెక్టర్, ఆర్కియాలజి, ఉమ్మడి అనంతపురం జిల్లా)సుమన జయంతి (డైరెక్టర్,బి.సి.యస్. స్టడీ సర్కిల్, ఉమ్మడి అనంతపురం జిల్లా), డా. హేమలతా సిస్టర్ (బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం), డా. షహీద సుల్తాన(డైరెక్టర్, కబీర్ హెర్బల్ యునాని సెంటర్, కర్నూల్), నవ్యశ్రీ, (ఒలంపిక్ హార్స్ రైడర్), సులోచనా దేవి ( ప్రముఖ రచయిత్రి, హిందూపురం), కొమ్మినేని నాగమణి (మనోహరి బ్యూటీ పార్లల్, అనంతపురం), డా. ఆయెషా దుర్దాన,సివిల్ అసిస్టెంట్ సర్జన్, హిదూపురం),అరుణజ్యోతి, (మాతృశ్రీ వృద్ధాశ్రమం హిందూపురం), పి.హాలీమా, ఉత్తమ ఉపాధ్యాయురాలు, కదిరి),యు.జయశ్రీ యాదవ్, (మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్ హిందూపురం), పుష్పలత, (ప్రముఖ కవయిత్రి, బెంగళూరు), సుజాత, (మెహర్ బాబా వృద్ధాశ్రమం, ధర్మవరం), జి.ఉమాదేవి (వ్యవస్థాపక అధ్యక్షులు,శ్రీకళాపీఠం, అనంతపురం), మల్లిక, (ఎడిటర్ ,జాబిలి మాసపత్రిక), వి.పి.మంజుల దుర్గనవీన్ ( కౌన్సిలర్, హిందూపురం)కె.అరుణ, (పంచాయతీ సెక్రటరీ కొడిగెనహళ్ళి), సుగమ్య శంకర్ (సినీనటి, మిస్ సౌత్ ఇండియా), దీపిక పి.యస్ (కర్ణాటక బ్యాంక్ మేనేజర్, పెనుకొండ)జి.రాధ, (భౌతికశాస్త్ర ఉపన్యాసకులు, పెనుకొండ) జయవరపు మనీషా, (ఎ.పి.జి. బి, అసిస్టెంట్ మేనేజర్ పెనుకొండ), యం. సుభాషిని (సప్తగిరి ఎండి, పాలసముద్రం), లక్ష్మీశ్యామ్,(సామాజిక సేవ), పి.సుజాత (అభయ ప్రింటర్స్ సోమందేపల్లి) అతిథుల చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. ప్రగతి ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులు చేసిన శాస్త్రీయ నృత్యం, భీమ లింగా బృందం ఆలపించిన మహిళా చైతన్య గీతాలు విశేషంగా అలరించాయి. సమాజ సేవకులు కే గోపీనాథ్ జన్మదినం సందర్భంగా ఆర్డిఓ సువర్ణ, శిల్పా చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు మహిళలు సుగమ్యాశంకర్, మెప్మా ఆర్ పి వాణి యువకులు రక్తదానం చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు




మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): ఆదివారం మంగపేట మండలం రాజుపేట గ్రామం లో గంగేర్ల రాజారత్నం తిరుపతమ్మ గారి కనిష్ఠ పుత్రుడు రఘు జ్యోతి వీరి వివాహానికి హాజరై ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు జాతీయ మాల మహానాడు పొలి బ్యూరో సభ్యులు చిట్టి మల్ల సమ్మయ్య మంగపేట మండల %రాజు% చైర్మన్ తోటా రమేష్ అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు కర్రి శ్యాం బాబు మాల మహానాడు మండల అధ్యక్షుడు మంచాల నాగేంద్ర కుమార్ అధ్యక్షులు అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు హ్యూమన్ రైట్స్ మంగపేట మండల అధ్యక్షులు కర్రీ శ్రీను జై భీమ్ రామ్మోహన్ గంధం కిషోర్ కర్రి రమేష్ బోడ ప్రసాద్ తెల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యకర్తకు భరోసా గుంటూరు వెళ్లి పరామర్శించిన ఇన్చార్జి గొట్టిపాటి, కడియాల



దర్శి, శుభోదయం న్యూస్: దర్శి మండలం తూర్పు చౌటపాలెం గ్రామం టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి కుమార్తె ఇటీవల యాక్సిడెంట్ కు గురై గుంటూరులోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు, ట్రీట్ మెంట్ విధానం తెలుసుకొని అక్కడి డాక్టర్స్ తో మాట్లాడి...పార్టీ అండగా ఉంటుందని, అన్నీ విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు.

## అడ్డగుట్టలో బస్తీ బాట కార్యక్రమం త్వరలో సమస్యలు పరిష్కరిస్తా.. సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్..



తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివకుమార్, మార్చి 16:ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు కంటేస్టేడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గము అడ్డగుట్ట డివిజన్ లో ఆదివారం బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. తాగు నీరు సమస్య లేకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సి సెక్షన్ లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను స్థానిక నాయకలుతో కలసి పరిశీలించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోటి నలభై ఐదు లక్షలు కేటాయించింది, కాబట్టి త్వరగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరవాలని మున్సిపల్ అధికారులను అదం సంతోష్ కుమార్ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ ఇంచార్జ్ ఆదం భరత్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులు,అమర్నాథ్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆమేర్,కేకేసి చైర్మన్ గంట రాజు సాగర్, అనంత కృష్ణరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి శివకుమార్, జలంధర్ రెడ్డి, ప్రభాకర్, హరి, రమేష్, సురేష్, సంతోష్ యాదవ్, ప్రీతం, ఆంటోని, దొమ్మాటి నాగమణి, సేవాదల్ రామ్ లీలా, లక్ష్మీ యాదవ్,కొమరమ్మ,చంద్రకళ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రోబోలతో సెర్చ్ ఆపరేషన్.. టన్నెల్‌లో ప్రస్తుత పరిస్థితి ఇదే



మహబూబ్‌నగర్ జిల్లా: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం 23 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కేవలం ఒక మృతదేహం మాత్రమే లభ్యం అయింది. మిగిలిన ఏడు మృతదేహాల కోసం నిరంతరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 12 ఏజెన్సీలకు చెందిన 650 మంది సభ్యులు షిఫ్టుల వారిగా సహాయక చర్యలు చేపడుతున్నారు. పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బురద భారీగా ఉబికి వస్తున్న ఊటనీరు పనులకు ఆటంకంగా మారింది. రోబోల వినియోగంతో సహాయక చర్యలు ముమ్మరం అవుతాయని భావిస్తున్నా ఇంకా రోబోల పని ప్రారంభం కాలేదు. అటానమస్ హైడ్రాలిక్ పవర్ రోబోలు మూడింటిని వినియోగించనున్నారు. ఒక్కో మిషన్ నిమిషానికి వెయ్యి క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల బురద, మట్టిని తొలగిస్తోంది. మానవుల కంటే 15 రెట్లు అధికంగా ఈ రోబోల పని చేస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు. టన్నెల్ ప్రమాద జీరో పాయింట్ వద్ద 50 మీటర్ల పరిధిలో ప్రమాదకరంగా ఉండటంతో అక్కడ ఈ రోబోలు వినియోగించాలని నిర్ణయించారు. రోబోలు సమర్ధవంతంగా పనిచేసేందుకు కావాల్సిన అదనపు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ సూచించిన డి1 నుంచి డి2 అనుమానిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు జరుపుతున్నారు. అయినా మృతదేహాల ఆచూకీ లభించడం లేదు. మరో వైపు డిజాస్టర్ మెనేజ్‌మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాగావత్ సంతోష్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ నిత్యం ఉదయం, సాయంత్రం సహాయ బృందాల హెడ్స్‌తో సమీక్షలు నిర్వహిస్తూ వారికి కావాల్సిన సూచనలు, సలహాలు, పరికరాలు సమకూర్చుతున్నారు. గడిచిన 23 రోజులుగా తమ వారి ఆచూకీ కోసం ఓవైపు జార?ండ్ పంజాబ్ జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన బాధిత కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూస్తున్నారు. భారీగా ఊరుతున్న సీపేజ్ వాటర్ బురదను తొలగించడం కష్టంగా మారింది. దక్షిణ మధ్య రైల్వే వారి సహకారంతో ప్లాస్మా కట్టర్స్ థర్మల్ కట్టర్స్‌తో టిబిఎం మిషన్ విభాగాలను కట్ చేసి లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపిస్తున్నారు మొత్తంగా సహాయ చర్యలు ముమ్మరం చేసినా భారీగా పేరుకుపోయిన శిథిలాలు బురద ఊట నీరుతో సహాయక చర్యలకు అడుగడుగున ఆటంకాలు ఎదురవుతున్నాయి.

## ఎంపీ డీకే అరుణ ఇంట్లో కలకలం



హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లోని ఎంపీ డీకే అరుణ ఇంట్లో కలకలం రేగింది. ఓ అగంతకుడు అర్ధరాత్రి ఆమె ఇంట్లోకి చొరబడ్డాడు. ముసుగు, గ్లౌజులు ధరించి ఇంట్లోకి ప్రవేశించాడు. అనంతరం, ఇంట్లో కిచెన్,హాల్‌సీసీ కెమెరాలు ఆఫ్ చేశాడు. గంటన్నరపాటు ఇంట్లో కలయతిరిగాడు. అయితే,దుండగుడు వచ్చిన సమయంలో డీకే అరుణ ఇంట్లో లేకపోవడం ప్రమాదమే తప్పింది. మరోవైపు, డీకే అరుణ ఇంట్లో ఎలాంటి దొంగతనం జరగకపోవడంపై కుట్రకోణం దాగి ఉందని డీకే అరుణ కుటుంబ సభ్యుల అనుమానం వ్యక్తం చేశారు. దీంతో డీకే అరుణ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఇంట్లో పోలీసులు, క్లూస్ టీమ్ విచారణ చేపట్టారు. తనపై ఏదైనా కుట్ర కు ప్లాన్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్న ఎంపీ డీకే అరుణ.. తన ఇంటికి భద్రత పెంచాలని కోరారు.

## ఓటమి భయంతోనే తమిళనాడులో కొత్త డ్రామా



హైదరాబాద్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్, త్రిభాష విధానంపై రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని డీఎంకే వితండవాదం చేస్తోంది. డీలిమిటేషన్, జాతీయ విద్యావిధానంపై దివాలాకోరుతనంతో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. 2026 తమిళనాడు ఎన్నికల్లో ఓటమి నుంచి తప్పించుకోవడానికి డీఎంకే తప్పుడు ప్రచారం చేస్తోంది. దీన్ని బూచిగా చూపించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో లిక్కర్ సరఫరాలో కుంభకోణం తెరపైకి వచ్చింది. డీఎంకే నేతలు కోట్ల రూపాయలు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. లిక్కర్ స్కాం దృష్టి మళ్లించడానికే డీఎంకే.. దక్షిణాదికి అన్యాయం అనే వాదనను లేవనెత్తింది. త్రిభాషా విధానం బ్రిటిష్ కాలం నుంచే అనేక సంవత్సరాలుగా అమలు జరుగుతోంది. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగా ఓటమి భయంతో స్టాలిన్ బురద జల్లుతున్నారు అని వ్యాఖ్యలు చేశారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్.. విమానం ఎమర్జెనీ ల్యాండింగ్



హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎమర్జెనీ ల్యాండింగ్ అయ్యింది. కౌలాలంపూర్ ఎయిర్ ఏషియా విమానంలో సాంకేతిక లోపం ఏర్పడటంతో ఏటీసీ అధికారులకు పైలట్ సమాచారం ఇచ్చారు. పైలట్ విమానాన్ని సురక్షితంగా ల్యాండింగ్ చేశాడు. 73 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వారం క్రితం కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘోర విమాన ప్రమాదం తప్పిన సంగతి తెలిసిందే. పైలట్ అప్రమత్తంగా వ్యవహరించటంతో పెను ప్రమాదమే తప్పింది. ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం 150 మంది ప్రయాణికులతో గోవా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు బయలుదేరింది. ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులు ఫ్లైట్ ల్యాండింగ్ చేయడానికి ఏటీసీ అధికారులు అనుమతించారు. ఏటీసీ నుంచి క్లియరెన్స్ రావటంతో.. పైలట్ విమానాన్ని డౌన్ చేశాడు. అయితే అప్పటికే రన్‌వేపై టేకాఫ్ తీసుకోవడానికి మరో విమానం రెడీగా ఉండగా.. దాన్ని గమనించిన పైలట్ అప్రమత్తమయ్యాడు. వెంటనే తన విమానాన్ని గాల్లోకి లేపాడు. దీంతో ఘోర ప్రమాదం తృటిలో తప్పిపోయింది. పైలట్ అప్రమత్తంగా వ్యవహరించటంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

# చైతన్యంతోనే వినియోగదారుల హక్కుల రక్షణ




వినియోగదారు హక్కు అనేది ఒక నిర్వచనం ప్రకారం, వినియోగదారుడు ఉపయోగిస్తున్న వస్తువు నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక వినియోగదారుగా ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు. వినియోగదారుడు మార్కెట్‌లో రాజుగా చెప్పబడుతున్నందున అతను ప్రాథమిక అవసరాల హక్కు, భద్రత హక్కు, సమాచార హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, ప్రాతినిధ్య హక్కు, పరిహారం పొందే హక్కు, విద్య హక్కు, ఆరోగ్యకరమైన పర్యావరణ హక్కు పేరుతో ఎనిమిది హక్కులను వినియోగించుకోవాలి. ప్రముఖ అమెరికన్ రాజకీయ కార్యకర్త, రచయిత రాల్ఫ్ నాడెర్ అనే మేధావిని వినియోగదారుల ఉద్యమ పితామహుడుగా పేర్కొంటారు. ఈ దినోత్సవం అన్ని వినియోగదారుల ప్రాథమిక హక్కులను ప్రోత్సహించడానికి, ఆ హక్కులను గౌరవించి, రక్షించమని ప్రోత్సహించడానికి ఒక అవకాశం కలిగిస్తుంది. 1983లో మొదటిసారిగా పాటించబడిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం, వినియోగదారుల అవగాహనను ప్రోత్సహించడానికి కీలకమైన కార్యక్రమంగా మారింది. 42 సంవత్సరాలుగా కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ సంస్థ వినియోగదారుల ఉద్యమాన్ని కలిసి జరుపుకోవడానికి ప్రచారాన్ని నిర్వహిస్తోంది, వినియోగదారులను ప్రభావితం చేసే సమస్యలపై ప్రపంచవ్యాప్త చర్యను సమీకరించడంలో సహాయపడటానికి వినియోగదారుల అంతర్జాతీయ సభ్యులు ప్రతి సంవత్సరం ప్రచార అంశాన్ని ఎంచుకోవడానికి సహాయం చేస్తారు. ఈ 2025 సంవత్సరం, ఈ దినోత్సవ పిలుపు 'సుస్థిర జీవనశైలికి న్యాయమైన పరివర్తన'. ఇది ఎవరూ వెనుకబడిపోకుండా చూసుకోవడానికి, స్థిరమైన జీవన విధానాలకు న్యాయమైన, సమగ్రమైన మార్పు అత్యవసర అవసరాన్ని నొక్కి చెబుతుంది. 1980ల నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువుల పరిశ్రమలో గణనీయమైన పురోగతి, విస్తరణ జరిగింది. ఇది వివిధ రకాల వినియోగ వస్తువులను మార్కెట్‌కు ఆకర్షించింది. అయితే లోపభూయిష్టమైన సమాచారం, వ్యాపారులు, తయారీదారుల నియంత్రణ కారణంగా వినియోగదారు సార్వభౌమాధికారాన్ని కూడా ప్రభావితం చేసింది. టెలివిజన్, వార్తాపత్రిక లేదా మ్యాగజైన్‌లపై వారి ప్రకటనలపై పరిమిత పర్యవేక్షణ ఉండేది. అయితే, ఈ తయారీదారులు అందించిన సేవలు అనుకున్నంత తృప్తిగా లేవు. భారతీయ మార్కెట్‌లో కల్తీ, తక్కువ -ప్రామాణిక కథనాల సంఖ్యను జోడించే వివిధ సంస్థలచే వినియోగదారుల వస్తువులను తయారు చేశారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి, వినియోగదారులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం అనేక నిబంధనలను ప్రవేశపెట్టింది. అందులో ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872, సేల్ ఆఫ్ గూడ్స్ యాక్ట్ 1930, స్టాండర్డ్ ఆఫ్ వెయిట్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976 మొదలైనవి ఉన్నాయి. ఈ చర్యలు వినియోగదారునికి కొంత ఉపశమనాన్ని అందించాయి. అయితే కల్తీ నాణ్యత లేని వస్తువుల సమస్యల పరిష్కరించడానికి 1986 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకువచ్చారు. 1986లో, వినియోగదారుల రక్షణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. ఈ బిల్లు డిసెంబర్ 24, 1986న రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. కాబట్టి, ఈ రోజు ప్రాముఖ్యతను గుర్తుచేసుకోవడానికి, డిసెంబర్ 24ని జాతీయ వినియోగదారుల దినోత్సవంగా గుర్తించడం జరిగింది. భారతదేశంలో వినియోగదారుల హక్కు నినాదం మీ ఉత్పత్తులు, మీ హక్కులు. వినియోగదారుల రక్షణ చట్టం ఉద్దేశం వినియోగదారుల వివాదాలను పరిష్కరించడం ఈ వివాదాల పరిష్కారం కోసం వినియోగదారుల కౌన్సిల్‌లు ఇతర అధికారాలను ఏర్పాటు చేయడంలో సహాయం చేయడం. క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఇది విజయవంతం అయినప్పటికీ, ఆన్‌లైన్ లావాదేవీలు లేదా టెలిషాపింగ్‌కు సంబంధించిన నిబంధనల లేకపోవడం, అనేక రకాల మోసపూరిత అన్యాయమైన పద్ధతుల పరిష్కరించడానికి ఈ చట్టంలో చర్యలుచేర్చబడలేదు. ఉత్పత్తి బాధ్యతకు సంబంధించిన కేటాయింపు లేకపోవడం, నిబంధనలు లేకపోవడం వంటి కొన్ని లోపాలు ఉన్నాయి. అన్యాయమైన ఒప్పందాలకు సంబంధించినది, ఇ- కామర్స్ వెబ్‌సైట్‌లకు కేటాయింపులు లేకపోవడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగం కోసం ఎటువంటి నిబంధనలు లేవు. అందువలన వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకు వచ్చారు. 2019లో ఈ విభాగంలో మూడు కొత్త పద్ధతులు జోడించబడ్డాయి. ఉత్పత్తి బాధ్యత అనే భావన, 'అన్యాయమైన కాంట్రాక్ట్' నిబంధన కూడా ప్రవేశపెట్టబడింది. ఇది వినియోగదారు హక్కులలో మార్పును కలిగిస్తుంది. ప్రత్యక్ష అమ్మకం, ఇ- కామర్స్ కోసం కొత్త నిబంధన, రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి కమిషన్‌లను జత చేయాలని ఆదేశిస్తుంది, జిల్లా కమిషన్‌లు ఫిర్యాదులను స్వీకరించడానికి విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు, ఉత్పత్తులు 50 లక్షల రూపాయలకు మించకూడదు. విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ 50 లక్షల రూపాయలకు మించినప్పటికీ రెండు కోట్ల రూపాయలకు మించని పక్షంలో ఫిర్యాదులను స్వీకరించడానికి రాష్ట్ర కమిషన్లకు అధికార పరిధి ఉంటుంది. విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ రెండు కోట్ల రూపాయలకు మించి ఉంటే ఫిర్యాదులను స్వీకరించడానికి జాతీయ కమిషన్ అధికార పరిధిని కలిగి ఉంటుంది. వినియోగదారు అవగాహన అనేది వస్తువులు, ఉత్పత్తులు, పరిపాలనలు కొనుగోలుదారుల అధికారాల గురించిన డేటా, సమాచారం గురించి కొనుగోలుదారుకు తెలుసని నిర్ధారించే ప్రదర్శన. వినియోగదారులు తాము కొనుగోలు చేసే ఉత్పత్తులు, సేవల గురించి ఖచ్చితమైన, నిష్పాక్షికమైన సమాచారాన్ని పొందగలగాలి. ఇది వారి ఆసక్తుల ఆధారంగా ఉత్తమ ఎంపికలను చేయడానికి, వ్యాపారాలచే తప్పుగా ప్రవర్తించబడకుండా లేదా తప్పుదారి పట్టించబడకుండా నిరోధిస్తుంది. వినియోగదారు అవగాహన, వినియోగదారు హక్కులు కొన్ని సాధారణ లక్షణాలను కలిగి ఉన్నప్పటికీ, వినియోగదారు హక్కు అనేది వినియోగదారుల అవగాహనకు భిన్నంగా ఉంటుంది. వినియోగదారులలో చైతన్యం తీసుకురావడానికి ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలలో వినియోగదారుల అవగాహనను పెంపొందించడం కోసం కాలానుగుణ ఉత్పత్తి నిర్దిష్ట బుక్‌లెట్‌లు, కరపత్రాలు, క్యాసెట్‌లు, సిడిలు, స్లైడ్‌లు, డాక్యుమెంటరీ ఫిల్మ్‌లు, ఇతర మాస్ కమ్యూనికేషన్ పరికరాలను ప్రచురించాలి. అప్పుడే వినియోగదారుల హక్కులు పరిరక్షించబడతాయి.

# దార్శనికుడు ఫాదర్ కొలంబో



ఫాదర్ అగస్టో కొలంబో (జననం 15 మార్చి 1927 మరణం 31 ఆగస్టు 2009) ఉత్తర ఇటలీలోని కోమో ప్రావిన్స్‌లోని కాంటూ అనే చిన్న పట్టణంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం లో జన్మించారు. 1952లో భారత దేశానికి బయలుదేరారు. పిఐఎంఇ (పొంటిఫికల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫారిన్ మిషన్స్) సంస్థ 1855 నుండి పని చేస్తోంది. ఆ సంవత్సరాల్లోనే భారతదేశంలోని సామాజిక అణచివేత గురికాబడినవారు బౌద్ధమతం, క్రైస్తవ మతం వైపు మొగ్గుచూపుతున్నారు. అగస్టో మూడు పారిష్‌లతో కూడిన ఖమ్మం డయోసెస్ (1988) స్థాపకుల్లో ఒకరు. భారతదేశంలో దాదాపు అరవై సంవత్సరాల మిషన్‌లో, అతను మతసంబంధమైన పనితోపాటు, దీనులకు, అభాగ్యులకు, కడుపేదవారి ప్రోత్సాహానికి అనేక కార్యక్రమాలను రూపొందించాడు. పేదలకు గృహాలు, సాంప్రదాయ చేతిపనుల ఉత్పత్తి , అమ్మకాలకు సహకార సంస్థలు, దళితుల భూములకు చట్టపరమైన రక్షణకు అతని నిబద్ధత, వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా పోరాడటానికి గ్రామీణ బ్యాంకులు, కుష్టురోగులకు ఆరోగ్య సంరక్షణ, విద్య, అక్షరాస్యతను మొదలైనవి కల్పించుటలో కొలంబో బడుగు బలహీనవర్గాలకు దగ్గర అయ్యారు. ఫాదర్ కొలంబో పేరు వినగానే వారిని ప్రత్యక్షంగా చూసిన వారికి నీతినిజాయితీ, క్రమశిక్షణ, సేవాగుణం, దయాగుణం, ప్రేమ, సహనం, మనుషుల్ని మనుషులుగా ప్రేమించడం లాంటి సుగుణాలు గుర్తుకొస్తాయి. ఫాదర్ కొలంబో తెలుగు నేలపై నిశ్శబ్ద సామాజిక విప్లవాన్ని తీసుకురావడంలో విజయం సాధించారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. లక్షలాది మంది పేద విద్యార్థులకు విద్యని అందించడంతోపాటు ఎంతోమంది నిరుపేద, సామాజికంగా వెలివేయ బడినటువంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులను, దీనులను చేరదీసి వారికి సామాజిక, ఆర్థిక భద్రతను కల్పిస్తూ ఎన్నో వేల కుటుంబాలల్లో వెలుగులు నింపడం జరిగింది. ఫాదర్ కొలంబో ఒక వ్యక్తి సమాజంలో ఎంతైనా మార్పు తీసుకురాగలరు అని నిరూపించగలిగారు. వారు సైకిల్‌పైన గ్రామగ్రామాలని తిరుగుతూ గ్రామంలో ఉన్న చివరి పేదగుడిసె దగ్గరికి వెళ్లి వారితో దైవ సేవ చేస్తూనే పేదరిక నిర్మూలన ప్రణాళికలను రచిస్తూ, పేద రైతులకు సబ్సిడీ పైన విద్యుత్ మోటార్లు, డీజిల్ మోటార్లు ఇవ్వడం వారు తీసుకున్న వస్తువులకు నామమాత్రపు ధరని వాయిదా పద్ధతులలో వసూలు చేస్తూ అలా బావిలను త్రవ్వించటం, వ్యవసాయ అనుబంధ పరికరాల్ని అందించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు స్టేషన్‌ఘన్‌పూర్ పరిసర గ్రామాల్లో చేయటం జరిగింది. వారికి విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారి పిల్లల్ని పాఠశాలలకు పంపే విధంగా ప్రోత్సహించేవారు. పేదలు గృహాలు నిర్మించుకోవడానికి రేకులను సహాయం చేయడం, ఇటుకలను కొనివ్వడం పేదల గృహ నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించేవారు. ఎంతో మంది పేదలు గుడిసెల్లో కాకుండా పక్కా ఇండ్లలో నివసించడానికి అతని ఆలోచనలు, అతను కల్పించిన సదుపాయాలు నేటికీ చెక్కుచెదరకుండా పేదలకు ఉపయోగపడుతున్నాయి. తను నిర్మించిన ఆసుపత్రులు నేటికీ పనిచేస్తున్నాయి. నిరుపేదల సంక్షేమానికి విద్యయే మార్గంగా అడుగులు వేసిన -కొలంబో విదేశీయుడు అయినా నిస్వార్థమైన సేవా దృక్పథాన్ని చూపిస్తూ మన ప్రాంతవాసుల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యడం కోసం కృషిచేశారు. వ్యక్తిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అనేది ఎంత వాస్తవమో, ఆ విధంగా మన ప్రాంతవాసులను మహోన్నతులుగా తీర్చిదిద్దుటకు కొలంబో సమాజం పట్ల ప్రేమ తో, అంకితభావంతో సేవచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారు స్థాపించిన కళాశాలలో, పాఠశాలలో ప్రవేశాలకు ఎంతో పోటీపడేవారు. పేదలకు అనుగుణంగా కార్పొరేట్ విద్యని పేదల స్థాయికి తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు ఫాదర్ కొలంబో కరుణాపురంలో జెఎన్‌జె కళాశాల విద్యానికేతన్ కళాశాల, పాఠశాల వరంగల్ మెడికల్ కళాశాల, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పాఠశాలలు, కళాశాల, యశ్వాన్తపూర్‌లో ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించి పేదలకు, బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం ద్వారా అక్కడ చదివిన ఎంతో మంది పేద విద్యార్థులు నేడు ఎన్నో ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించడం జరిగింది. కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించి అతి తక్కువ ఫీజులు, పేదలకు ఫీజుల రాయితీలు కల్పించేవారు. ప్రతి సంవత్సరం 1700 మందికి పైగా గ్రామీణ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను సంపాదించడానికి సేవలందిస్తోంది. ఫాతిమా చారిటబుల్ ట్రస్ట్‌ని స్థాపించి దాని ద్వారా శాశ్వతంగా పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందిస్తున్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం. చిన్నతనం నుండే సామాజిక స్పృహ దైవభక్తి మెండుగా ఉండేవి. వారు నిర్మించిన బిల్డింగులు నేడు ప్రభుత్వ గురుకుల పాఠశాలలుగా వేలాది మంది విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయి. వారు ఒక ఇంజనీర్‌గా, ఒక డాక్టర్ గా, ఒక శిల్పిగా వారు నిర్మించిన బిల్డింగ్‌లు సజీవ సాక్షాలు. 30 సంవత్సరాల క్రితం నిర్మించిన బిల్డింగులు కూడా నేడు పటిష్టమైన స్థితిలో ఉండి వేల మంది విద్యార్థులకు వసతి గృహాలుగా సేవలందిస్తున్నాయి. వారి ఆశయాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే వారి ఆత్మీయ వారసుడు ఫాదర్ సుధాకర్ రెడ్డి కృషి అభినందనీయం. వారు లేరనే లోటే కానీ, వారి ఆశయాలు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి జన్మదినం సందర్భంగా ఘనంగా నివాళులు సమర్పిస్తున్నాం.

# బాపూ! ఈ దుర్గతి బాపు!!

శాంతి, అహింసలే ఆయుధాలుగా సమరం సాగించి దేశ బానిసత్వ శృంఖలాలు పగులగొట్టి, స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహాత్మాగాంధీ ఆశయాలే భారత ప్రజల పంచప్రాణాలు. ఆ మహాత్ముని హత్యా సంఘటన చరిత్రలో చెరగని విషాదం. అటువంటి విషాద సంఘటనను పాఠ్యప్రణాళిక నుంచి తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం క్షమించరానిది. పైగా గాంధీజీ హత్యకు గురికావడం అందరికీ తెలిసిందేనని, అది మళ్లీమళ్లీ గుర్తు చేయవలసిన అవసరం లేదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పార్లమెంట్ వేదికగా ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ భావజాల ప్రభావం ఉందని తెలుస్తోంది. మహాత్ముడిని బలిగొన్నది ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన ఘాట్సే అన్నది అందరికీ తెలిసిందే. యథారాజ తథా ప్రజ అన్నట్టు కేంద్రంలో పాలనలో ఉన్న పెద్దల ఆలోచనల బట్టే ఈ నిర్ణయాలు వెలువడుతుంటాయి. మరో ముఖ్యమైన సంఘటన కేరళలో నెయ్యట్టింకర పట్టణంలో గాంధేయవాది పి. గోపీనాథన్ అయ్యర్ విగ్రహాన్ని బుధవారం సాయంత్రం గాంధీజీ మునిమనుమడు తుషార్ గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన బ్రిటిష్ పాలకులు కన్నా ఆర్ఎస్ఎస్ మరింత ప్రమాదకారి అని ఆరోపించారు. బిజెపిని మనం ఓడించగలం కానీ ఆర్ఎస్ఎస్ విషం లాంటిదనీ, దీనిపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఇప్పటికే ఇది కేరళలో ప్రవేశించిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్, బిజెపి మద్దతుదారులకు కోపం తెప్పించి ఆయన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని నిరసన నినాదాలు చేశారు. తుషార్ గాంధీ ప్రయాణిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. దీన్ని బట్టి గాంధీవాదానికి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ భావజాలం ఎలా చాపకింద నీరులా విస్తరిస్తోందో స్పష్టమవుతోంది. కమలనాథులకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న చరిత్ర బొత్తిగా లేకపోయినా మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ సారథులైన గాంధీల కుటుంబ పెద్ద, ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూను బద్ధ శత్రువులుగానే చూస్తున్నారు. మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తమ ప్రియతమ నాయకులని, తమ ఆదర్శ పురుషులని చెప్పుకొంటుంటారు. కానీ గాంధీజీ అహింసా సిద్ధాంతానికి, నిరాయుధ విధానానికి విరుద్ధంగా మతోన్మాదంతో ముస్లిం మైనారిటీలు, దళితులను హింసాత్మకంగా అణిచివేయడానికి పాల్పడుతున్న సంఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి దారుణ సంఘటనలను



దేశాధినేతగా ప్రధాని మోడీ బాహాటంగా ఖండించిన సందర్భాలు కనిపించవు. దీన్నిబట్టి గాంధీజీపై వారికి ఎంత భక్తిశ్రద్ధలున్నాయో తెలుస్తోంది. గాంధీ హంతకుడు నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడుగా మధ్యప్రదేశ్‌కు చెందిన బిజెపి నాయకురాలు సాధ్వీ ప్రజ్ఞాసింగ్ కీర్తించడం, దాన్ని బిజెపి పెద్దలెవరూ ఖండించకపోవడం వాస్తవదూరం కాదు. 2022లో గాడ్సేను విమర్శిస్తూ ట్వీట్ చేశారన్న ఆరోపణపై గుజరాత్‌లోని వడ్గామ్ నియోజకవర్గ దళిత నేత జిగ్నేశ్ మేవానీని 2022 ఏప్రిల్ 20 రాత్రి అసోం పోలీస్‌లు అకస్మాత్తుగా అరెస్టు చేసి ఎక్కడికో తీసుకెళ్లడం అత్యంత వివాదాస్పదమైంది. పాలకులకు నచ్చని వారిని చట్టం ఏమైనా చేస్తుందనడానికి ఈ సంఘటన ఉదాహరణ. చివరికి న్యాయస్థానాలు కూడా మేవానీకి అండగా నిలవలేకపోయాయి. 2022 లోనే గాంధేయ వాదానికి సమాధి కట్టే మరో ప్రయత్నం జరిగింది. పార్లమెంట్ ఆవరణలో శాంతియుత ధర్నాలు, దీక్షలు చేపట్టరాదంటూ ప్రభుత్వం ఒక బులెటిన్ విడుదల చేసింది. వెంటనే ప్రతిపక్షాలు దీనిపై విరుచుకుపడ్డాయి. తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రి ఈ బులెటిన్‌ను, దానితోపాటు తన అభిప్రాయాన్ని ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ ఆవరణనుంచి గాంధీ విగ్రహాన్ని, రాజ్యాంగంనుంచి 19(1ఎ) అధికరణను తొలగించాలని గట్టిగా వ్యాఖ్యానించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎంపిలకు నిరసనకు అవకాశం నిరాకరించినప్పుడు పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి తమ గోడు చెప్పుకొంటూ నిరసన ప్రదర్శనలు చేసుకునే హక్కు సభ్యులకు ఉండేది. దానిని కూడా నిరాకరించడం కంటే గాంధేయానికి సమాధి ఇంకేముందన్న తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. సభ అయినా, సమావేశం అయినా, మరే కార్యక్రమం అయినా ప్రజల హక్కులను కాలరాస్తున్నప్పుడు దానిని శాంతియుతంగా ప్రతిఘటించడం సహజం. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాటంలో మహాత్మాగాంధీ ఆశ్రయించిన తిరుగులేని అహింసాయుధాలు ధర్నా, దీక్ష, సత్యాగ్రహం యావత్తు ప్రపంచానికే ఆదర్శమయ్యాయి. అలాంటిది దేశ శిఖరాగ్ర ప్రజాస్వామిక సంస్థ పార్లమెంట్ ఆవరణలోనే ధర్నాలు చేయరాదంటే గాంధీ మార్గాన్ని నియంత్రించడమే. వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛకు రాజ్యాంగంలో 19వ అధికరణం ద్వారా హామీ కల్పించారు. శాంతియుతంగా, ఆయుధాలు లేకుండా సమావేశం కావడానికి, సభలు జరుపుకోవడానికి అవసరమైన స్వేచ్ఛను 19వ అధికరణ(బి) ప్రసాదించింది. అసోసియేషన్లు, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును 19వ అధికరణ (సి) నిబంధన సమకూర్చింది. దేశమంతటా స్వేచ్ఛగా తిరిగే హక్కును (డి) నిబంధన కల్పించింది. ఇప్పటికే మామూలుగా వినియోగించే విమర్శల పదాల మీద కూడా అన్‌పార్లమెంటరీ అని ముద్రవేసి ప్రతిపక్షాల గళంపై ఉక్కుపాదం మోపిన కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ బయట ప్రశ్నించే వారి గొంతును నిరంకుశ చట్టాల ద్వారా నొక్కివేయడం ఇదివరకే ప్రారంభమైంది. ఈ పరిణామాలన్నీ ప్రస్తుత పాలకులు గాంధేయ వాదానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 'మహాత్మా ! మమ్మల్ని క్షమించు' అని మానవతావాదులు, గాంధేయ వాదులు వేడుకోవడం తప్పమరేమీ లేదు.

# రాజా సాబ్ టీజర్ ఇకనైనా వదులుతారా..?



# రాయలసీమ రౌడీ..

## రాయలసీమ రౌడీ జనార్ధన్ కథ ఏంటో..?

విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సమ్మర్ రేసులో దిగబోతుండగా ఆ మూవీ తర్వాత రవి కిరణ్ కోలా డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ భారీ బడ్జెట్ తో రాబోతుందని తెలుస్తుంది. రవికిరణ్ కోలా ఈ సినిమా స్క్రిప్ట్ దశ నుంచే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఐతే ఈ సినిమా కథ రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందని తెలుస్తుంది. అంతేకాదు లేటెస్ట్ గా ఈ సినిమా టైటిల్ ని రౌడీ జనార్ధన్ గా ఫిక్స్ చేశామని దిల్ రాజు లీక్ చేశాడు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా రీ రిలీజ్ ప్రెస్ మీట్ లో విజయ్ దేవరకొండ రవి కిరణ్ కోలా సినిమా టైటిల్ లీక్ చేశాడు దిల్ రాజు. ఇదివరకు టైటిల్ చెప్పామన్న ఆలోచనలో రౌడీ జనార్ధన్ టైటిల్ రివీల్ చేశాడు. ఐతే ఇలా టైటిల్స్ లీక్ చేయడం చిరంజీవి నుంచి అలవరచుకున్నారేమో కానీ టైటిల్ చెప్పేశాక ఏంటి టైటిల్ చెప్పేశానా అని అనుకోవడం దిల్ రాజు వంతు అయ్యింది. ఇదిలా ఉంటే ఈ టైటిల్ చూసి రౌడీ ఫ్యాన్స్ నిజంగానే షాక్ అవుతున్నారు. రౌడీ జనార్ధన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్ అని అంటున్నారు.

అంతేకాదు రాయలసీమ లో జరిగే కథ కాబట్టి తప్పకుండా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని ఫిక్స్ అవుతున్నారు. విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఒక మంచి మాసివ్ హిట్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. ఐతే కింగ్ డమ్ టీజర్ చూసే ఇది పక్కా ష్యూర్ షాట్ హిట్ అని డిసైడ్ అయిన విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ రవి కిరణ్ సినిమా టైటిల్ రౌడీ జనార్ధన్ అనే సరికి మరింత ఎగ్జైట్ అవుతున్నారు. విజయ్ దేవరకొండని అందరు ముద్దుగా రౌడీ స్టార్, రౌడీ హీరో అనేస్తుంటారు. అతను తన ఫ్యాన్స్ ని రౌడీస్ అంటుంటాడు. సో అతను కూడా రౌడీ హీరో అనేలా భావన కలిగించాడు. ఐతే ఈమధ్య తన పేరు మీద ఎలాంటి ట్యాగ్ లైన్ లు ఉండవు ది దేవరకొండ తప్ప అంటూ చెప్పుకొచ్చిన విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ టైటిల్ ని ఓకే చేశాడు అంటే రౌడీ ఫ్యాన్స్ ని అలరించేందుకే అని అనుకుంటున్నారు. ఈ సినిమా మిగతా కాస్ట్ అండ్ క్రూ ఎవరన్నది తెలియాల్సి ఉంది. దిల్ రాజు ఈ మూవీపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. స్క్రిప్ట్ దశలోనే సినిమా హిట్ అనేలా ఉందని టాక్. మే నెల నుంచి ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లే అవకాశం ఉందని తెలుస్తుంది.




రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న రాజా సాబ్ సినిమాను ఇంకా చెక్కుతూనే ఉన్నారు మేకర్స్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమా కూడా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతుందని తెలుస్తుంది. ప్రభాస్ లాంటి స్టార్ హీరోతో థ్రిల్లర్ జోనర్ సినిమా చేయడం పెద్ద సాహసమే అని చెప్పొచ్చు. ఐతే ఈ కథలో ఉన్న కమర్షియల్ యాంగిల్స్ ఆడియన్స్ ని మెస్మరైజ్ చేస్తాయని అంటున్నారు. అసలైతే రాజా సాబ్ ని ఈ ఇయర్ సమ్మర్ రిలీజ్ అనుకున్నారు కానీ ఇప్పుడు అది వాయిదా పడుతుందని తెలుస్తుంది. ఆ సినిమా కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడన్నది ఇంకా చెప్పలేదు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి ఇప్పటివరకు టీజర్ వదల్లేదు. ప్రభాస్ గ్లింప్స్ ఇంకా మోషన్ పోస్టర్ ఒక్కటి మాత్రమే రిలీజ్ చేశారు. సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా కూడా మేకర్స్ మాత్రం వాళ్ల అభ్యర్ధనను పట్టించుకోవట్లేదు. కనీసం రాజా సాబ్ టీజర్ అయినా వదలండి అంటూ రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఒక రేంజ్ లో కామెంట్స్ పెట్టినా చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు.

ఇంకా మారుతి ఎక్కడ కనిపించినా కూడా రాజా సాబ్ గురించి ఏదైనా కొత్త విషయం చెప్పండి అని అడిగితే అవన్నీ తర్వాత అని మాట దాటేస్తున్నాడు. ఈ సీక్రెసీ అంతా సినిమా మీద క్యూరియాసిటీ పెంచేస్తుంది నిజమే కానీ తీరా వచ్చాక అంచనాలను అందుకోకపోతే మాత్రం కచ్చితంగా ఫ్యాన్స్ డిజప్పాయింట్ అవుతారన్న విషయాన్ని దర్శక నిర్మాతలు గుర్తించాలి. ఆడియన్స్ ని ఎంతసేపు హోల్డ్ చేస్తే సినిమాపి అంత అంచనాలు రెట్టింపు అవుతాయి.

ఈ విషయం తెలిసి కూడా రాజా సాబ్ యూనిట్ లేట్ చేస్తూ వచ్చింది. స్టార్ సినిమాలు అయినా కూడా ఈమధ్య ఎక్కువ ప్రమోషన్స్ చేస్తేనే ఎక్కువ మంది ఆడియన్స్ కు రీచ్ అవుతుంది. సినిమా ప్రమోషన్స్ లో రాజమౌళిని మించిన వారు లేరనేలా ఆయన సెట్ చేసుకున్నాడు. ఈమధ్య ఆయన తర్వాత ప్లేస్ లో అనీల్ రావిపూడి కూడా సినిమా ప్రమోషన్స్ లో సూపర్ అనిపించుకున్నాడు. మరి రాజా సాబ్ టీం ఏం చేస్తున్నారన్నది తెలియదు కానీ ఫ్యాన్స్ ని వెయిటింగ్ లో పెట్టి ఇబ్బంది పెట్టేస్తున్నారని చెప్పొచ్చు.






## కాలేజ్ డేస్ లోకి వెళ్ళిపోయిన రష్మిక..!

రష్మిక మందన్నా మరోసారి తన సహజమైన అందంతో అభిమానుల మనసులు దోచేసింది. మేకప్ లేకుండా, సంప్రదాయ చీరకట్టులో కనిపించిన ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గోల్డెన్ బ్రౌన్ చీర, నీలం రంగు బ్లౌజ్‌లో, సొగసైన వయ్యారంతో ఈ నేషనల్ క్రష్ స్టన్నింగ్ లుక్ ఇచ్చేసింది. సింపుల్ స్టైల్, హాయిగా చిరునవ్వుతో రష్మిక క్యాజువల్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ మరింత ఆకట్టుకుంది.
ఈ ఫోటోలను రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, చివరి నిమిషంలో మేకప్, హెయిర్‌స్టైల్ అన్నీ తానే చేసుకోవాల్సి రావడంతో ఇలా అయ్యిందని సరదాగా చెప్పింది. తన ఫ్రెండ్ ఫోటోలు తీయడంతో, ఇది పూర్తిగా కాలేజీ రోజులను గుర్తుచేసేలా ఉందని చెప్పింది. సాధారణంగా ఫ్యాన్సీ అవుట్‌ఫిట్స్, ట్రెండీ లుక్స్‌తో కనిపించే రష్మిక.. ఈసారి సంప్రదాయ హంగులతో మెరిసిపోయింది. ఫోటోలలో రష్మిక చూపించే మెలోడి కంటే, ఆమె హావభావాలే ప్రధాన ఆకర్షణగా మారాయి. ఎక్కడ చూసినా ముద్దుగా, క్యూట్‌గా కనిపించే ఈ భామ.. నలుపు రంగు గాజులతో, లేత జుంకాలతో పర్ఫెక్ట్ ట్రెడిషనల్ లుక్ ఇచ్చింది. కేవలం డ్రెస్ మాత్రమే కాదు, తన ఎక్స్‌ప్రెషన్స్ ద్వారా కూడా ఆమె అందాన్ని కొత్త ఎత్తుకు తీసుకెళ్లింది. చిరునవ్వుతో రష్మిక ఇచ్చిన ఫోటోలు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ ఫోటోలు భారీ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇదే నీ బెస్ట్ లుక్, రష్మికా.. నువ్వు ఇలానే ఎప్పుడూ ఉండాలి, సింప్లిసిటీకి నువ్వే బెస్ట్.. అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. రష్మిక అందానికి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ ఫాలోయింగ్ పెరిగిపోతుంది. ఇక అమ్మడు ఇటీవల యానిమల్ – పుష్ప 2 – ఛావా సినిమాలతో కెరీర్ బిగ్గెస్ట్ హిట్స్ ను సొంతం చేసుకుంది.

## బడ్జెట్ రేంజ్ పెంచిన హీరో కం డైరెక్టర్!



హారర్ కామెడీ చిత్రాల్లో రాఘవ లారెన్స్ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. 'ముని'తో మొదలైన ప్రస్థానం ఇంకా అలాగే కొనసాగుతుంది. స్వీయా దర్శకత్వంలో తెరకెక్కిస్తూ 'కాంచన' సిరీస్ నుంచి వరుస విజయాలు అందుకుంటున్నాడు. అలాగే సినిమా సీక్వెల్స్ బడ్జెట్ అంతకంతకు పెంచుకుంటూ వెళ్తున్నాడు. 2011లో 'కాంచన' 7 కోట్లతో నిర్మించాడు. అప్పట్లో ఈసినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. అటుపై 'కాంచన2' తెరకెక్కించాడు. తాప్సీని ఫీమేల్ లీడ్ గా తీసుకుని 17 కోట్లతో నిర్మించగా 100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. 'కాంచన' సిరీస్ లో ఇదే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రం. అటుపై 'కాంచన3' కూడా మంచి ఫలితాలు సాధిం చింది. కానీ భారీ అంచనాలైతే థర్డ్ పార్ట్ అందుకోలేదు. కంటెంట్ కాస్త వీక్ గా ఉందనే విమర్శలు వ్యక్తమ య్యాయి. అలాగే రొటీన్ కంటెంట్ అనే వాదనా తెరపైకి వచ్చింది. అలా 'కాంచన 3'పై కొంత ప్రతికూల ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కాంచన 4'ని మాత్రం మరింత ప్రతిష్టా త్మకంగా ప్లాన్ చేస్తున్నాడు. సమయం కూడా ఎక్కువగానే తీసుకుంటున్నాడు. దాదాపు ఆరేళ్ల తర్వాత నాల్గవ భాగాన్ని తెరకెక్కిస్తున్నాడు . 'కాంచన 4' కోసం ఏకంగా 70 కోట్లు బడ్జెట్ కేటాయించారుట. భారీ కాన్వాస్ పై ఈ చిత్రం తెరకెక్కుతుందని సమాచారం. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడుట. కంటెంట్ ను చాలా కొత్తగా సిద్ధం చేసాడుట. టెక్నికల్ గానూ సినిమాను హైలైట్ చేయాలన్నది ప్లాన్ అట. గతంలో వచ్చిన మూడు భాగాలకు మించి ఉండేలా సన్నాహాలు చేస్తున్నాడుట. ఇందులో ఇప్పటికే 'బధిర' యువతిగా పూజాహెగ్డే ఎంపికైంది.

## లవ్ స్టోరీ పాటల మీద స్పెషల్ ఫోకస్..!




ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా మహేష్ బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా సెట్స్ మీద ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. లవ్ స్టోరీగా వస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ ని మ్యూజిక్ డైరెక్టర్స్ ద్వయం వివేక్, మెర్విన్ అందిస్తున్నారు. ఇప్పటికే కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ మ్యూజిక్ లవర్స్ ని అలరిస్తున్న వివేక్ మెర్విన్ తెలుగులో రాం సినిమాతో ఎంట్రీ ఇస్తున్నారు. లవ్ స్టోరీగా వస్తున్న రాం 22 సినిమాలో సాంగ్స్ స్పెషల్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో సాంగ్స్ అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయట. లవ్ స్టోరీ కాబట్టి వివేక్, మెర్విన్ కూడా మంచి కంపోజిషన్ అంది స్తున్నారట. ఈ సినిమా కోసం రాం లిరిక్ రైటర్ గా కూడా మారినట్టు తెలుస్తుంది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తర్వాత మహేష్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈమధ్య వరుస ఫ్లాపులు ఫేస్ చేస్తున్న రామ్ రాబోతున్న సినిమాతో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. ఈ సినిమాలో రామ్, భాగ్య శ్రీ జోడీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. అందాల భామ భాగ్య శ్రీ బోర్స్ ఈ సినిమా లో మరోసారి తన అందంతో అదరగొట్టేస్తుందని అంటున్నారు. మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు ఆ సినిమా సక్సెస్ కాకపోయినా వరుస క్రేజీ ఛాన్స్ లు అందుకుంటుంది. రాం తో భాగ్య శ్రీ జోడీ సినిమాకే హైలెట్ గా నిలిచేలా ఉంటుందని అంటున్నారు. ఇక మ్యూజిక్. ఇక మ్యూ డైరెక్టర్స్ ద్వయం వివేక్, మెర్విన్ కూడా ఈ సినిమాకు మంచి సంగీతాన్ని అందిస్తున్నారట. ప్రేమకథలకు మంచి సంగీతం అందించే అవకాశం ఉంటుంది. అందుకే రామ్ 22 సినిమాను మ్యూజిక్ తోనే సూపర్ హిట్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. రాం 22వ సినిమా గురించి వస్తున్న ప్రతి అప్డేట్ ఉస్తాద్ రామ్ ఫ్యాన్స్ ని సూపర్ ఎగ్జైట్ చేస్తుంది. డబుల్ ఇస్మార్ట్ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తీసుకుని రామ్ నెక్స్ట్ సినిమా చేస్తున్నాడు. ఐతే ఈ సినిమాలో రామ్ లుక్స్ కూడా డిఫరెంట్ గా ఉంటాయని తెలుస్తుంది. ఈ సినిమాలో రామ్ అనీల్ పాత్రలో కనిపించనున్నారు.

